జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 26 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఓబీసీల చరిత్రను ఆర్ఎస్ఎస్ చెరిపేసింది

- కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ
- ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు
- దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారు
- 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

# అందరిలో చైతన్యం నింపేలా...




- కొన్ని కుటుంబాలను దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో వెల్లడించిన సీఎం
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత
- ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలి
- ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలి

**అమరావతి**

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు...శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం - మిగతా3లో



## సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన

- వైకాపా హయాంలో జరిగిన కుంభకోణాల బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాజధాని నుంచి అన్ని ప్రాంతాలకు అనుసంధానం ఉండేలా రహదారులు, రైల్వే కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటోంది
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

## ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది



- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్
- యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలి
- యుద్ధ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరం

## ఆరు నూరైనా.. మూడేళ్లలో అమరావతి పూర్తి



- మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు నిర్మించి వసతులు కల్పిస్తాం
- గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది
- ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది
- మీడియాతో మంత్రి నారాయణ

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?

- ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై వైఎస్ షర్మిల విమర్శలు
- చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్.
- ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు
- ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట.



## సింగపూర్‌లో చంద్రబాబుకు
# ఏం పని?

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్
- పేద, మధ్య తరగతి ప్రజలకు వ్యతిరేకమైన ప్రభుత్వం
- వారి కష్టాలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు
- పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎగ్గొట్టి సింగపూర్ ట్రిప్పులు తిరుగుతున్నారు
- "చంద్రబాబు సింగపూర్‌ని మరిచిపోలేకపోతున్నారు
- ఆయనకు, అసెందాస్‌తో ఉన్న సంబంధం ఏంటో బయట పెట్టాలి?.




**తాడేపల్లి**

చంద్రబాబుది బ్రెయిన్ లెస్ గవర్నమెంట్ అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మండిపడ్డారు. పేద, మధ్య తరగతి ప్రజలకు వ్యతిరేకమైన ప్రభుత్వం అంటూ దుయ్యబట్టారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వారి కష్టాలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎగ్గొట్టి సింగపూర్ ట్రిప్పులు తిరుగుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు సింగపూర్‌ని మరిచిపోలేకపోతున్నారు. ఆయనకు, అసెండాస్‌తో ఉన్న సంబంధం ఏంటో బయట పెట్టాలి?. నారా లోకేష్ విద్యా వ్యవస్థను నాశనం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారు. - మిగతా3లో



## భారత్‌లో తొలి హైడ్రోజన్ కోచ్ పరీక్ష విజయవంతం

- హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ఈ రైళ్లు.. కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.
- పర్యావరణానికి హానికరం కాని, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు భారత్ అడుగులు వేస్తోంది
- ఇది భారతీయ రైల్వేను మరింత టెక్నాలజీ పరంగా అభివృద్ధి చేయడంతో ముందడుగు పడింది

# పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

- 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారు
- మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలి
- బీసీ హాస్టళ్ల మెరుగుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



**అమరావతి**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు... 20 శాతం మంది పేదలను - మిగతా3లో

## మూడురెట్లు నింగిలోకి శాటిలైట్లు.. త్వరలో నాసా ఉపగ్రహాన్ని ప్రయోగిస్తాం

- ప్రస్తుతం భారత్‌కు చెందిన శాటిలైట్లు ప్రస్తుతం 55 ఉన్నాయి
- 2040 నాటికి భారత్ స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాల పరంగా ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా ఉంటుంది
- భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తుంది
- ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్



# మూడురెట్లు నింగిలోకి శాటిలైట్లు.. త్వరలో నాసా ఉపగ్రహాన్ని ప్రయోగిస్తాం

స్పేస్‌లో ఉన్న ఉపగ్రహాల సంఖ్యను భారత్ రాబోయే రోజుల్లో మూడురెట్లు పెంచుతుందని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌కు చెందిన శాటిలైట్లు ప్రస్తుతం 55 ఉన్నాయని పేర్కొన్నారు. 'భారత అంతరిక్ష కార్యక్రమం-విజయాలు, సవాళ్లు, భవిష్యత్ దిశ' అనే అంశంపై ఆయన మాట్లాడారు. 2040 నాటికి భారత్ స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాల పరంగా ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా ఉంటుందన్నారు. ఈ ఏడాది ఇస్రో 12 లాంచ్ వెహికిల్ మిషన్లను ప్లాన్ చేస్తోందన్నారు. ఇందులో నాసా-ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్‌ని భారత్ జీఎల్ఎల్వీ-ఎఫ్ 16 జులై 30న ప్రయోగించనున్నట్లు తెలిపారు. ఇస్రో సొంతంగా ఇంటర్నేషనల్ స్పేషన్ సెంటర్‌ను నిర్మిస్తుందని తెలిపారు. తమకు సొంత ల్యాండింగ్ మిషన్ సైతం ఉందన్నారు. ప్రస్తుతం 55 భారత ఉపగ్రహాలు అంతరిక్షం నుంచి ప్రజలకు సేవలందిస్తున్నాయని.. రాబోయే మూడేళ్లలో వాటి సంఖ్య దాదాపు మూడురెట్లు పెరుగుతుందన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉందని.. దాంతో కొత్త ఉపగ్రహాలను ప్రయోగించాల్సి ఉందన్నారు. ఇస్రో ఈ దిశగా పని



చేస్తుందన్నారు.

భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తుందన్నారు. మొదటి మాడ్యూల్‌ను 2028లో కక్ష్యలో ఉంచనున్నట్లు తెలిపారు. అంతరిక్ష రంగంలో సంస్కరణలు తీసుకువచ్చే పని జరుగుతుందన్నారు. గతంలో ఇస్రో సర్వీస్ బేస్డ్ మోడల్‌లపై పని చేసిందని.. ఇప్పుడు వాణిజ్య అవకాశాలను వినియోగించుకోవాలనుకుంటుందన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత భారత్‌తో జపాన్ భాగస్వామ్యం కావాలనే కోరికను వ్యక్తం చేసిందన్నారు. సంయుక్తంగా జాక్సాతో కలిసి చంద్రయాన్-5, లూపెక్స్ మిషన్‌పై కలిసి పని చేయనున్నట్లు తెలిపారు. ఉపగ్రహాన్ని కలిసే తయారు చేస్తున్నామని.. దాన్ని జపాన్ ప్రయోగిస్తుందన్నారు. చంద్రయాన్-3 ల్యాండర్ 1,600 కిలోలు, కొత్త ఈ కొత్త మిషన్ 6,600 కిలోలు బరువు ఉంటుందన్నారు. రాబోయే రెండేళ్లలు పెద్ద వార్తలు వింటారన్నారు. రాబోయే మూడు నెలల్లో ఇస్రో అమెరికా 6,500 కిలోల కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని భారత్ రాకెట్ నింగిలోకి తీసుకెళ్తుందని చెప్పారు. శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.4వేలకోట్ల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించిందని చెప్పారు. గగన్‌యాన్ మిషన్ కింద 2027 తొలి త్రైమాసికంలో భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపాలని భావిస్తున్నది. ఇదిలా ఉండగా.. ఇస్రో ఇప్పటి వరకు 3.4దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను నింగిలోకి పంపింది. ఆయా దేశాలకు సొంతంగా సాంకేతిక లేకపోవడంతో వాటిని ఇస్రో ప్రయోగించింది. గత పదేళ్లలో ఇస్రో మొత్తం 518 ఉపగ్రహాలను ప్రయోగించిందని నారాయణన్ అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడిలో తర్వాత పాకిస్తాన్‌లో ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అనేది ఇంకా ఆన్‌లోనే ఉందని సీడీఎస్(చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం జూలై 25) ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌కు హాజరైన అనిల్ చౌహాన్ మాట్లాడుతూ..ఆపరేషన్ సిందూర్ అనేది అవసరమైన సందర్భంలో మళ్లీ జూలు విదల్చడానికి ఇంకా సిద్ధంగానే ఉందన్నారు.

**అది నిరంతరం నేర్చుకునే ప్రక్రియ**

ఇక భారతదేశ యుద్ధ సామర్థ్యం గురించి ఆయన పలు కీలక విషయాలను చెప్పుకొచ్చారు. యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలన్నారు. యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించు కోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరమన్నారు. అటు సస్త్ర(యుద్ధం) ఇటు శాస్త్రం(జ్ఞానం) అనేవి మిలటరీకి 24%ఇ%7, 365 రోజులు చాలా కీలకమన్నారు.

**మూడు స్థాయిల్లో మాస్టర్ కావాలి..**

యుద్ధ రంగంలోకి దిగే సైనికుడు ప్రధానంగా మూడు స్థాయిల్లో మాస్టర్ కావాల్సిన అవసరం ఉందన్నారు. అందులో , నిర్దిష్టమైన ప్రణాళిక, వ్యూహాత్మకత, కార్యాచరణ, అనేవి యుద్ధ రంగంలో ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. వీటిలో ప్రతీ సైనికులు ఆరితేరి ఉండాలన్నారు. ఇది ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ముందుకు సాగడమే తప్ప ఇందులో షార్ట్ కట్స్ అంటూ ఏమీ ఉండవన్నారు. ప్రస్తుత రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం యొక్క నిరంతర పురోగతి ద్వారా మనం అపూర్వ మైన వేగాన్ని చూస్తున్నామని, దాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగితేనే యుద్ధంలో పైచేయి సాధిస్తామన్నారు.

కాగా, ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అసువులు బాసారు. కశ్మీర్ పర్యాటక ప్రాంతాల్నిచూ



డటానికి వెళ్లిన పర్యాటకులు ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనేఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. మే 7వ తేదీన భారత్ చేపట్టిన ఈఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఉనికిలో లేకుండా పోయే ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది.ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ అతాలకుతలమైంది. భారత్ దాడుల్ని తిప్పి కొట్టలేక ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ కాస్త దారికొచ్చింది. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌లోకి చొచ్చుకుపోయిని భారత ఆర్మీ బలగాలు అక్కడ కీలక ఉగ్రస్థావరాలను చిన్నాభిన్నం చేశారు. సుమారు వందమందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడం ఒకటైతే, ఉగ్రస్థావరాలు ఉన్న చోటల్లా భారత్ చేసిన దాడులకు పాకిస్తాన్ ఊపిరి తీసుకోలేకపోయింది. అలాగే పాక్ ఆర్మీ క్యాంపుల్ని కూడా భారత్ టార్గెట్ చేసి పైచేయి సాధించింది. భారత్ దాడులకు గుక్క తిప్పులేకపోయిన పాకిస్తాన్.. మే 10వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చింది. పాకిస్తాన్ మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్.. భారత్ ఆర్మీకి ఫోన్ చేసి కాల్పుల విరమణ ఒప్పందానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.. అదే సమయంలో పాకిస్తాన్ మళ్లీ ఎటువంటి దుస్సాహసానికి పాల్పడ్డాఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉందని గట్టి హెచ్చరికల నడుమ కాల్పుల విరమణకు అంగీకరించింది భారత్.

# లోక్‌సభలో 28న 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ.. ప్రధాని మోదీ పాల్గొనే ఛాన్స్!

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనలపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించేందుకు అంగీకరించింది. ఈ రెండు అంశాలపై చర్చించాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. దాంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగుతున్నది. వరుసగా పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతూ వచ్చాయి. శుక్రవారం సైతం ప్రతిపక్షాల ఆందోళన నేపథ్యంలో ఉభయ సభలు సోమవారానికి వాయిదాపడ్డాయి. ఆపరేషన్ సిందూర్ అంశంపై సోమవారం (జులై 28న) చర్చ జరుగనున్నది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చను ప్రారంభిస్తారు. ఈ చర్చలో హెూంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో పాటు బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, నిషికాంత్ దూబే పాల్గొంటారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం చర్చలో పాల్గొనే అవకాశం ఉన్నది. జులై 29న రాజ్యసభలో ఈ



అంశంపై చర్చ ప్రారంభం కానున్నది. రాజ్‌నాథ్ సింగ్, జైశంకర్‌తో పాటు ఇతర మంత్రులు పాల్గొంటారు. ఎగువ సభలో జరిగే చర్చలోనూ ప్రధాని మోదీ పాల్గొంటారని భావిస్తున్నారు. అంశంపై ఉభయసభల్లో 16గంటల పాటు చర్చ ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అఖిలపక్ష సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యే ముందుకు కాంగ్రెస్ సహా అనేక పత్రిపక్ష పార్టీలు ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రదాడిపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశాయన్నారు. దీనిపై చర్చించేందుకు తాము సిద్ధంగానే ఉన్నామన్నారు. ప్రతిపక్షం తొలిరోజు నుంచి పార్లమెంట్‌లో గందరగోళం సృష్టిస్తుందని.. పార్లమెంట్ లోపల, వెలుపల నిరసన తెలుపుతుందని.. సభ పని చేయనివ్వడం లేదని ఆరోపించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలివారంలో తాము ఒకే ఒక బిల్లును ఆమోదించగలిగామని.. పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించొద్దని ప్రతిపక్ష పార్టీలను కోరుతున్నానన్నారు.

## ఓబీసీల చరిత్రను ఆర్ఎస్ఎస్ చెరిపేసింది



**ఢిల్లీ:** భారత ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అలాంటి వారికి అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన బాగిదారి న్యాయ మహా సమ్మేళనం కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా, ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని దుయ్యబట్టారు. "2004 నుంచి నేను రాజకీయాల్లో ఉన్నాను. ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే.. ఓబీసీల ప్రయోజనాలను కాపాడటం కోసం నేను చేయగలిగినంత చేయలేకపోయానని అనిపిస్తోంది. ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నా. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలం. అందుకోసం చరిత్ర తెలుసుకోవాలి. దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారు. ఓబీసీల చరిత్ర ఎక్కడుంది. భాజపా ఆర్ఎస్ఎస్ ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయి" అని రాహుల్ గాంధీ మండిపడ్డారు.

"ఓబీసీలు ఉత్పాదకశక్తికి ప్రతీకలు. కానీ, వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారు. అన్ని రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది? కుల గణన కూడా ఎప్పుడో చేయాల్సింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మేం తప్పకుండా కులగణన పూర్తిచేస్తాం" అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు.

**ప్రాంతీయ భాష ముఖ్యమే కానీ..**

ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్ స్పందించారు. "అభివృద్ధిలో విద్యే ప్రాధాన్యం. ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయి. భాజపా నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమే. దానితో పాటు ఆంగ్ల ప్రాధాన్యాన్నీ అర్థం చేసుకోవాలి" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## భారత్‌లో తొలి హైడ్రోజన్ కోచ్ పరీక్ష విజయవంతం



దేశంలో మొట్టమొదటి హైడ్రోజన్ కోచ్‌ను విజయవంతంగా పరీక్షించి.. భారతీయ రైల్వే చరిత్ర సృష్టించింది. ఈ వీడియోను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ఈ రైళ్లు.. కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. పర్యావరణానికి హానికరం కాని, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు భారత్ అడుగులు వేస్తోంది. ఇది భారతీయ రైల్వేను మరింత టెక్నాలజీ పరంగా అభివృద్ధి చేయడంతో ముందడుగు పడింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడం.. భారత్‌ని హైడ్రోజన్ ఆధారిత రైల్వే సాంకేతికతలో ప్రపంచదేశాల సరసన అగ్రగామిగా నిలబెడుతుందని అశ్విని వైష్ణవ్ ట్వీట్ చేశారు. భారత్ 1,200 %న్వా% హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేసింది. ఇది దేశీయ రవాణా రంగానికి ఒక కీలక మైలురాయి"అని ఆయన పేర్కొన్నారు. మొత్తం హైడ్రోజన్-పవర్డ్ కోచ్ (డ్రైవింగ్ పవర్ కార్) చెన్నైలోని ఐసీఎఫ్ వద్ద విజయవంతంగా పరీక్షించబడిందన్నారు. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ పథకంలో భాగంగా 35 హైడ్రోజన్ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ రైళ్లను దేశ వ్యాప్తంగా హెరిటేజ్, హిల్ స్టేషన్లలో నడపాలని భావిస్తోంది. భారతీయ రైల్వే ఇప్పటికే ఉన్న డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (%ణజువీఖ%)ను హైడ్రోజన్ ఫ్యూయెల్ సెల్‌తో నడిచే విధంగా చేసే పైలట్ ప్రాజెక్ట్‌ను కూడా రైల్వేశాఖ చేపట్టింది.

## రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ పోస్టు స్వీకరించను: సీజేఐ బీఆర్ గవాయ్

**అమరావతి:** పదవీ విరమణ తర్వాత ఎటువంటి పోస్టును స్వీకరించబోను అని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని దారాపూర్ స్వగ్రామంలో ఆయన్ను ఇవాళ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిటైర్మెంట్ తర్వాత ఎటువంటి ప్రభుత్వ హెూదాను



స్వీకరించబోను అని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రిటైర్మెంట్ తర్వాత తనకు కావాల్సినంత సమయం దొరుకుతుందని, అప్పుడు ఎక్కువ సమయాన్ని దారాపూర్, అమరావతి, నాగపూర్‌లో గడపనున్నట్లు ఆయన తెలిపారు. సీజేఐ గవాయ్ ఈ ఏడాది నవంబర్‌లో రిటైర్ కానున్నారు. స్వగ్రామంకు విచ్చేసిన గవాయ్‌కు భారీ సంఖ్యలో ప్రజలు స్వాగతం పలికారు. కేరళ, బీహార్ మాజీ గవర్నర్, తండ్రి ఆర్ఎస్ గవాయ్ స్మారకం వద్ద నివాళి అర్పించారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన వార్షిక కార్యక్రమంలో పాల్గొన్నారు. దారాపూర్ మార్గంలో నిర్మించనున్న గేట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఆ గేట్‌కు ఆర్ ఎస్ గవాయ్ పేరు పెట్టనున్నారు.

# ప్రభుత్వ అధికారుల అక్రమాల పుట్టపగులుతోంది.. తవ్వే కొద్దీ డబ్బే డబ్బు

**భువనేశ్వర్:** అవినీతికి పాల్పడుతున్న అటవీశాఖ అధికారుల్ని విజిలెన్స్ అధికారులు ఆట కట్టిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అటవీ శాఖ అధికారుల ఇళ్లలో విజిలెన్స్ శాఖ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో ఓ అధికారికి 116 ఫ్లాట్లు గుర్తించగా.. మరో అధికారి ఇంట్లో తవ్వే కొద్దీ నోట్ల కట్టలు, గోల్డ్ కాయిన్లు, ఇతర బంగారు ఆభరణాలు వెలుగులోకి వచ్చాయి. సదరు అధికారుల ఇళ్లల్లో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆరో ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేశారు. ఈ సోదాల్లో అటవీశాఖ డిప్యూటీ రేంజర్ రామ చంద్ర నాయక్ నివాసంలో ఆదాయానికి మించిన రూ.1.44 కోట్ల క్యాష్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆయనకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ ఆస్మిక తనిఖీలు చేపట్టారు అధికారులు. తనిఖీల్లో జయపూర్‌లోని ఆయన ఫ్లాట్‌లో రహస్య గదిలో దాచిన రూ. 1.44 కోట్ల నగదు, 4 బంగారు బిస్కెట్లు, 16 బంగారు నాణేలు (ప్రతి నాణెం 10 గ్రాములు),6 ప్రాంతాల్లోని జయపూర్, భువనేశ్వర్‌లోని ఆయన నివాసాలు, బంధువుల ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు జరుగుతున్నాయి. కాగా, ఈ దాడుల్లో ఆరుగురు డీఎస్పీలు, ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, తొమ్మిదిమంది ఏఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కరెన్సీ కౌంటింగ్ మెషీన్లు ఉపయోగించి నగదు లెక్కింపు కొనసాగుతోంది. ఈ దాడికి ముందు మరో అటవీ శాఖ అధికారి నివాసాల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సదరు అధికారికి 119కి పైగా ప్లాట్లు ఉన్నట్లు తేలింది.





# ఆరు నూరైనా.. మూడేళ్లలో అమరావతి పూర్తి

**అమరావతి** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు.. .ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ - 1,టైప్ -2,గ్రూప్- డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు...అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు మంత్రి...ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత టెండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై,ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం... ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి. నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం... వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం...వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది... మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు,తాగునీరు, డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది.. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి... ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నాయి... అలాగే ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటుచేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ.

**సింగపూర్ ప్రభుత్వాన్నీ వేధించిన వైసీపీ**

గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014%-%19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం.. దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి...సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు.

# పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.

**ప్రజా భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ**

ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న



అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు.

**ఈ మెయిళ్లతో సంప్రదింపులు**

కార్పొరేట్ కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీలు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీరియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు

# విశాఖ రైల్వే జోన్ పనులు షురూ...

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే జోన్ ఏర్పాటులో మరో ముందడగు పడింది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. జోన్ పరిధి, డివిజన్లు, సిబ్బంది, ఇతర వివరాలతో కూడిన నివేదికను రైల్వే బోర్డుకు పంపగా.. పరిశీలించి కొన్ని మార్పులతో ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జోన్ సరిహద్దులు, డివిజన్లు, సిబ్బంది వివరాలతో కూడిన డీపీఆర్‌ను ఆమోదించింది. రైల్వే బోర్డు కొన్ని ప్రతిపాదనలను తిరస్కరించగా.. కొత్తగా పోస్టులు సృష్టించకూడదని, ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించింది.దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆస్తులు, సిబ్బందిని కొత్త జోన్‌కు బదిలీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే బోర్డు.. నీ తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ మధ్య రైల్వే జోన్ల పరిధిలోని సిబ్బంది, ట్రాక్ మెషీన్లు బదిలీ చేయడానికి అంగీకరించలేదు. జోన్‌కు సంబంధించి విశాఖపట్నంలో చేపట్టబోయే సివిల్ పనుల కోసం మరో రూ.200 కోట్లు కావాలని డీపీఆర్‌లో కోరారు. వెంటనే ప్రతిపాదనలు పంపితే.. వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రైల్వే బోర్డు ముడసర్లోవలో హెల్త్ యూనిట్ ఏర్పాటును తిరస్కరించింది.. కొత్తగా జీఎం పోస్టు మినహా ఇతర పోస్టులు సృష్టించకూడదని తేల్చి చెప్పింది. రైల్వే బోర్డు గుణుపూర్-పర్లాఖెముండి సెక్షన్, నౌపడ-గుణుపూర్ లైన్‌ను.. గుణుపూర్-తేరుబలి కొత్త లైన్ పూర్తయ్యే వరకు విశాఖపట్నం




డివిజన్‌లో ఉంచాలనే ప్రతిపాదనకు నో చెప్పింది.రైల్వే బోర్డు విశాఖపట్నం డివిజన్‌కు అవసరమైన సిబ్బంది కోసం (అధికారులు, సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడే కేటాయిస్తామని, ఫీల్డ్ సిబ్బందిని మాత్రమే విభజిస్తారు) డీపీఆర్‌లో చేసిన ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలో రైల్వే అధికారులు నివాసం ఉండేందుకు అవసరమైన అద్దెకు తీసుకునే ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలి అని రైల్వే బోర్డు సూచనలు చేసింది. మొత్తం మీద రైల్వే బోర్డు విశాఖపట్నం రైల్వే జోన్‌కు సంబంధించిన డీపీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే మిగిలిన పనులు మొదలవుతాయంటున్నారు.

# రోజా నోరు తెస్తున్న తంటా

**తిరుపతి :** వైసీపీకి మాజీ మంత్రి రోజా లాంటి వారు అస్సెట్ అవుతారనుకుంటే భారంగా మారుతున్నారు. బరువుగా పార్టీకి తయారవుతున్నారు. అరెస్ట్ లతో కాస్తో కూస్తో వైసీపీకి సానుభూతి లభిస్తుందని భావిస్తే, రోజా లాంటి వారితో ఉన్నదంతా తుడిచిపెట్టుకుపోతుంది. రోజా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగానే కాదు.. సాధారణ జనానికి కూడా మంట తెప్పిస్తున్నాయి. రోజా లాంటి నేతల నోళ్లను కొన్నాళ్లపాటు అదుపులో పెట్టకపోతే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ తీరని నష్టం జరుగుతుందన్న విశ్లేషణల్లో వాస్తవముంది. రోజా నోటికి ప్లాస్టర్ వేయాలని సొంత పార్టీ నేతలే కోరుతున్నారంటే ఆమె ఏ రేంజ్ లో మాట్లాడిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జగన్ ఇటువంటి నేతల విషయంలో సీరియస్ డెసిషన్ తీసుకోవాలంటున్నారు ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టాల్సిందే. అయితే ఆ వ్యాఖ్యలతో వచ్చిన సానుభూతిని రోజా తన వ్యాఖ్యలతో తనకు తానే చెరిపేసుకున్నారు. పార్టీని కూడా డ్యామేజ్ చేశారు. నగరిలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్న రోజా రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గాలిలో గెలిచిన గాలిగాళ్లే ఎక్కువైపోయారంటూ విమర్శలు చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ వీకెండ్ నాయకులు అని ఫైర్ అయ్యారు. ఒక్కరు కూడా ప్రజల దగ్గరికి వెళ్లి వాళ్ల కష్టం ఏంటో అడగరని రోజా అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీడీపీ, జనసేన నేతలు అమెరికా పారిపోవాలని చెప్పారు. చంద్రబాబు డబ్బులు ఎక్కువగా ఇస్తున్నారని అందుకే పవన్ కళ్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరిపోయిందంటూ ఆరోపించారు... రాష్ట్రంలో గాలిలో గెలిచిన గాలిగాళ్లు ఎక్కువైపోయ్యారు. ఇప్పుడే హైదరాబాద్‌కు పారిపోయే వాళ్లు.. రేపు జగనన్న ప్రభుత్వం వస్తే వీళ్లు హైదరాబాద్ కాదు.. అమెరికాకు పారిపోతారంటూ రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీని ఖచ్చితంగా ఇబ్బది పెట్టేవే. ఆ రోజు మిమ్మల్ని కాపాడటానికి ఎవ్వరు ఉండరని, వీళ్లని నమ్మితే ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లని మీరు టార్చర్ పెట్టినా.. కేసులు పెట్టించినా.. కొట్టినా.. దానికి 100 రెట్లు మీకు వడ్డీతో కూడా తిరిగి ఇచ్చేస్తామంటూ రోజా చేసిన హెచ్చరికలతో కాస్తో కూస్తో వైసీపీ నేతల వరస అరెస్ట్ లతో వచ్చిన సానుభూతి పోయిందని అంటున్నారు. రోజాకు ఆవేశం తప్ప ఆలోచన లేదని, సినీ రంగం నుంచి రావడంతో డైలాగులు ఆకట్టుకునేలా అనిపించినా అవి మాత్రం వచ్చే ఓట్లను రాకుండా చేస్తాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## సింగపూర్‌లో చంద్రబాబుకు ఏం పని?

-మొదటిపేజీ తరువాయి

గత ఆరు త్రైమాసికాలుగా రూ.4,200 కోట్లు బకాయిపడ్డారు. ఏ మాత్రం బాధ్యత లేకుండా చంద్రబాబు, లోకేష్ వ్యవహరిస్తున్నారు. పేద విద్యార్థులు గొప్ప చదువులు చదవడం చంద్రబాబుకు ఇష్టం ఉండదు. వసతి దీవెన కింద ఇవ్వాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం విద్యా రంగానికి వేల కోట్లు ఖర్చు చేసి సంస్కరణలు తెచ్చారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం వాటిని సర్వనాశనం చేసింది. "ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగ్గొట్టటానికి రకరకాల కొర్రీలు పెట్టారు. లోకల్, నాన్ లోకల్ అంటూ కొత్త కొర్రీలు పెట్టారు. చదువుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్తే నాన్‌లోకల్ అంటారా?. ఇంతకంటే దారుణం ఇంకేమైనా ఉంటుందా?. జులై 10 నాటికి విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు" అంటూ శైలజానాథ్ దుయ్యబట్టారు.

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?

ఇంటర్నెట్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. 'చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండి' అని డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల.

## సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన

**విజయవాడ:** ఈ నెల 27 నుంచి సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన ప్రారంభిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఆగస్టు 13 వరకు మూడు విడతల్లో తొలిదశ పర్యటన చేపడుతున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రచార సామగ్రిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఆ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాల్లో బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. తీగ లాగితే డొంక కదిలినట్లుగా మద్యం కుంభకోణంలో ఒక్కొక్కరు బయటకు వస్తున్నారన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజధాని నుంచి అన్ని ప్రాంతాలకు అనుసంధానం ఉండేలా రహదారులు, రైల్వే కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ కోసం రూ.30 వేల కోట్ల వరకు నిధులను కేంద్రం ప్రభుత్వం ఖర్చు చేయబోతోందన్నారు. ఇటీవల తన దిల్లీ పర్యటనలో పార్టీ సంస్థాగత అంశాలు, ఆలోచనలతోపాటు రాష్ట్రానికి మంజూరైన ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా కేంద్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు. నరసాపురం ప్రాంతంలో అగ్రికామర్స్ హబ్ కోసం గతంలో రూ.వంద కోట్లు ఇచ్చినా అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మళ్లీ అగ్రికామర్స్ హబ్ పునః ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లోనూ సాంకేతికతను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.

## అందరిలో చైతన్యం నింపేలా...



-మొదటిపేజీ తరువాయి

దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు:

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

# ముద్రగడ ఆరోగ్యంగా ఉండాలని 1,116 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు

**కాకినాడ జూలై 25 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకోవాలని కోరుతూ, కిర్లంపూడి గ్రామంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ముద్రగడ అభిమానులు నిర్వహించారు. పూజల అనంతరం 1,116 కొబ్బరికాయలు చితకబాదారు. ముద్రగడ సతీమణి పద్మావతి మొదటిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం నాగబాబు మాట్లాడుతూ, ముద్రగడ గారి ఆరోగ్యం నిలకడగా ఉంది.



త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుతారు. అభిమానులు అధైర్య పడొద్దు, అని తెలిపారు. ఇంతకే కాక, కిర్లంపూడి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, వనదుర్గాదేవి ఆలయం, చిల్లంగిలోని కనకదుర్గ అమ్మవారి ఆలయాల్లో



కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిల్లంగి, జగపతినగరం, కిర్లంపూడి గ్రామాల నుంచి ముద్రగడ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూల్లో వర్ణ నూతన ఆస్పత్రి ప్రారంభం




**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జూలై 25.** కర్నూలులో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారనీ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. కర్నూలు లోని గాయత్రీ ఎస్టేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వర్ణా స్కిన్ కేర్ మరియు హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ ఆసుపత్రిని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్. ఇ. విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ణా



ఆసుపత్రి ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. పెద్ద పెద్ద నగరాల్లో అందించే వైద్య సేవలు కర్నూలు ఆసుపత్రుల్లో ఉండడం గొప్ప విషయం అన్నారు. వైద్య సేవలు అందించు డాక్టర్స్ డా. నవీన్ డా. గాయత్రి. గైనకాలజిస్ట్ విజయలక్ష్మి డా. అనూష డా. సుజిత్ రెడ్డి గార్లు వీరి సేవలను




సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది రాయలసీమ జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వైద్యం కోసం కర్నూలుకు రావడం గొప్ప విశేషం అన్నారు. వర్ణా ఆసుపత్రిలో అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి కోరారు.

# అంగరంగ వైభవంగా 108 కుండలాల మహా గాయత్రి యజ్ఞా కలశ శోభయాత్ర

**( ప్రజా జ్యోతి రిపోర్టర్ )జూలై 25 కర్నూలులో** శ్రీ గాయత్రీ పరివార్ హరిద్వార్ వారి పర్యవేక్షణలో కర్నూలు జిల్లా గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతా భగవతీదేవి జన్మ శతాబ్ది పురస్కరించుకొని కర్నూల్ నగరంలోని శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపం బళ్లారి రోడ్ లో 108 కుండలాల గాయత్రి మహా జ్ఞాన యజ్ఞం సందర్భంగా కర్నూల్ బళ్లారి చౌరస్తాలోని ఆంజనేయస్వామి దేవాలయం నుండి శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపం వరకు గాయత్రి యజ్ఞ కళాశాల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాటాలు గాయత్రి మహా యజ్ఞం మంత్రంతో మహిళలు కళశాలు భక్తితో శిరములపై దాల్చి ఊరేగింపుగా మూడు కిలోమీటర్ల దూరం భక్తి ప్రవర్తనతో పాదయాత్ర కొనసాగించారు. ఈ యజ్ఞానికి ప్రతి ఒక్కరు హాజరు కావచ్చు అని సాంప్రదాయ దుస్తులతో రావాలని నిర్వాహకులు గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జూలకంటి రఘునాథ్ రెడ్డి, లక్ష్మీ సరోజ, గాయత్రి ఉపాసకులు నరసప్ప, బాలకృష్ణ స్వామి ఆచారి, ఐరన్ షాప్ రాము ఆచారి, తదితరులు తెలిపారు. 26మరియూ 27వ తేదీలలో శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణమండపం లో హరిద్వార్ నుంచి వచ్చిన భువన గాయత్రి వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమం జరుగుతుందని, ఈ యజ్ఞంలో పాల్గొనడం ద్వారా ఆయురారోగ్యా ఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయని కనుక ప్రతి ఒక్కరు ఈ యజ్ఞంలో పాల్గొని తరించాలని గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జూలకంటి రఘునాథ్ రెడ్డి, లక్ష్మి సరోజ,



రమణాచలం, రాము ఆచారి,గాయత్రి ఉపాసకులు యజ్ఞ నిర్వాహకులు నరసప్ప బాలకృష్ణ స్వామి, స్వయం ప్రభ, మరియు వైద్యం రామానాయుడు, హరి సింహ నాయుడు తదితరులు కోరారు.

# ?? బీసీ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలి

?? రాయలసీమ విద్యార్థి నాయకుల డిమాండ్

**(ప్రజా జ్యోతి రిపోర్టర్ )జూలై 25** కర్నూలు జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు, అఖిల భారత బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వాల్మీకి బాలకృష్ణ ల బృందం జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ప్రసూన గారికి విద్యార్థి సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" సంక్షేమ హాస్టల్లో లో వసతి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలని, విద్యార్థులకు సన్న బియ్యం ద్వారా భోజనము అందించాలని, ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో ట్యూటర్ని ఏర్పాటు చేసి వారికి గౌరవ వేతనం సకాలంలో విడుదల చేయాలని, పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ప్రతినెల హాస్టల్ బిల్లును ప్రభుత్వం ఇలాంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని, విధులకు సక్రమంగా హాజరు కాకుండా వ్యక్తిగత కార్యకలాపాల్లో బిజీగా ఉన్న వార్డెన్ లపై చర్యలు తీసుకోవాలని, ప్రతి సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని" విద్యార్థి నాయకులు కోరారు. ధన్యవాదాలు! ౨ కోనేటి వెంకటేశ్వర్లు, చైర్మన్ ఏ రాయలసీమ విద్యార్థి జెఏసి



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లనిస్తాం

**ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందొద్దు..**

**అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు.**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే**

**ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం..**

**జయశంకర్ భూపాలపల్లి :** ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే భాద్యత నాది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామ రైతు వేదికలో జిల్లా హౌసింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా చిన్నకోడెపాక, బాలయ్యపల్లి, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి(కే), వెంకటేశ్వర్లపల్లి, చెంచుపల్లి గ్రామాల్లోని మొత్తం 79 మంది లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో స్మశాన వాటికలు, వైకుంఠదామాలు కడితే ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్ళలోనే కూలిపోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా, రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డూ ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వలేదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయి.. శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈరోజు బాలయ్యపల్లి గ్రామంలో పోలీసు శాఖ వారి ప్రోత్సాహంతో గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో గ్రామంలో రూ.1 లక్షా 20 వేల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అంతేకాకుండా, గ్రామాల్లో ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా, ఏదైనా నేరం జరిగితే దోషులను, నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. నేర పరిశోదనలో పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో, దుకాణాల్లో, కాలనీల్లో ఇండ్ల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు



**రామాపురం ప్రజా జ్యోతి జూలై 25** రామాపురం మండలం హసనాపురం గ్రామానికి చెందిన భాష ఆయన సతీమణి గులాబ్ జాన్ ఆజ్ యాత్రకు బయలుదేరుతున్న శుభ సందర్భంలో విందు లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మోహన్ రెడ్డి గారు ఆయన వెంట గ్రామస్తులు వైయస్ఆర్ సీపీ నాయకులు ఉన్నారు

## పది కుటుంబాలను దత్తత తీసుకున్నజిల్లా కలెక్టర్,సంయుక్త కలెక్టర్



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** ముఖ్యమంత్రి స్ఫూర్తితో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలోని పి-4 కార్యక్రమంలో భాగంగా 10 బంగారు కుటుంబాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ మరో 10 బంగారు కుటుంబాలను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ దత్తత తీసుకొని ఆ బంగారు కుటుంబాలకు మార్గదర్శులవ్వాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం చంద్రబాబు నాయుడు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు మరియు ఇతర ప్రజా ప్రతినిధుల తో పి4 కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ

**జిల్లా 25 వ మహాసభ బద్వేల్ లో జరిగినందుకు బద్వేల్ సిపిఐ నాయకులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.**

**గోపవరం 25 జులై( ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 25వ మహాసభ బద్వేల్ లో మూడు రోజులపాటు ధూమ్ దాం గా మహాసభ జరిగింది చుట్టుపక్కల మండలాల నుండి. బడుగు బలహీన వర్గాలు ఎందరో పాల్గొన్నారు. ఈ మహాసభలో పార్టీ నిర్మాణం కొరకు ముఖ్య నాయకులను ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా జిల్లా సమితి సభ్యులుగా బద్వేల్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిగా పనిచేయుచున్న పొంగూరు నాగరాజు ను. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సభ్యునిగా ఏకగ్రీవంగా మహాసభ లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణ అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉందని. పట్టణంలోని దళిత కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీ అధ్వానంగా దుర్భరం ఉందని భవిష్యత్తులో బద్వేల్ పట్టణ అభివృద్ధి కై పోరాటాలు చేస్తామని. సభా ముఖంగా తెలియజే చేస్తున్నానని ఆయన చెప్పారు.

## స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి:




**బాపట్ల జూలై 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కవాతు మైదానం ముస్తాబు చేయడంతో పాటు, అభివృద్ధిని చాటి చెప్పే శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విశిష్ట సేవలందించిన ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో సత్కరించేందుకు అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఇన్‌చార్జ్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్సిటీ ఉంటే మూడు కాలేజీల ప్రిన్సిపల్ పెత్తనం కొనసాగదని క్లస్టర్ యూనివర్సిటీ గురించి దుష్ప్రచారం మొదలుపెట్టారు.




**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జూలై 25 కర్నూలు జిల్లాలో** 2014 విభజన చట్టంలో ప్రకారంగా 2018 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేతుల మీదుగా రాయలసీమ ముఖద్వారం కర్నూల్ లో క్లస్టర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్లస్టర్ యూనివర్సిటీలో కె.వి.ఆర్,ఛర్ మెన్,సిల్వర్ జూబ్లీ మూడు డిగ్రీ కళాశాలలు అనుసంధానం చేస్తూ క్లస్టర్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు.2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ క్లస్టర్ యూనివర్సిటీలో మూడు కళాశాలలను మరియు సిబ్బందిని అప్పుచెప్పలేదు. 2024 లో కూటమి ప్రభుత్వం ఏర్పడింది కనుక ఇప్పటికైనా క్లస్టర్ యూనివర్సిటీని కాపాడుకుందాం. 1) క్లస్టర్ యూనివర్సిటీలో మూడు డిగ్రీ కళాశాల కలపాలి. 2) మూడు కళాశాలల సిబ్బందిని క్లస్టర్ యూనివర్సిటీకి అప్పజెప్పాలి. 3) తక్షణమే వైస్ ఛాన్సలర్ ను నియమించాలి. 4) ఫైనాన్స్ బడ్జెట్ ను నియమించాలి. 5) టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ఈ మూడు కాలేజీలకు సంబంధించిన ప్రిన్సిపల్స్ మరియు కాలేజ్ ఎడ్యుకేషన్ హైయర్ ఎడ్యుకేషన్ సంబంధించిన వారితో క్లస్టర్ యూనివర్సిటీ ఆపాలని క్లస్టర్ యూనివర్సిటీ ఉపయోగం లేదని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి నెగిటివ్ సమాచారాన్ని ఇక్కడున్న అధికారులు అందించడం జరిగింది.నారా లోకేష్ అన్న గారు దీనిపై పూర్తిగా సమీక్షించి క్లస్టర్ యూనివర్సిటీ ని కాపాడవలసిందిగా కోరుతున్నాం. క్లస్టర్ యూనివర్సిటీ ఉపయోగాలు 1) విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ కోర్సులు రావడం జరుగుతుంది. 2) పోస్ట్ గ్రాడ్యుయేట్ వివిధ కోర్సులు రావటం జరుగుతుంది 3) రీసెర్చ్ పీహెచ్డీ చేసుకునే అవకాశం ఉంటుంది. 4) ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు రావడం జరుగుతుంది. 5) స్టేట్,నేషనల్ సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. 6) వివిధ కోర్సులతోపాటు సర్టిఫికెట్ కోర్సులు కూడా రావటం జరుగుతుంది. ఇంకా అనేక ఉపయోగాలు ఉన్నాయి. ధన్యవాదాలు సీమ కృష్ణ రాథోడ్ రాయలసీమ ఉద్యమ యువ నాయకులు రాయలసీమ విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు

# శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఘనంగా ప్రారంభమైన ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమం..

శ్రీకాళహస్తి శాసనసభ్యులతో కలసి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో పర్యటించిన తుడా చైర్మన్..
నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం... ఎమ్మెల్యే నిధులు తుడా నిధులతో
శ్రీకాళహస్తికి మహర్దశ.. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.. అభివృద్ధి అజెండాగా తుడా పని చేస్తుంది..
తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..





**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏ డే విత్ తూడా చైర్మన్ అనే కార్యక్రమంలో భాగంగా తుడా పరిధిలోని 9 నియోజకవర్గాలలో స్థానిక శాసనసభ్యులతో కలిసి పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని అక్కడే పరిష్కరించే విధంగా సరికొత్త కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మొదటగా శుక్రవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా అధికారులతో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం చేరుకున్నారు.అక్కడ స్థానిక శాసనసభ్యులు మున్సిపల్ అధికారులు అందరూ కలిసి నగరంలో సమస్యలను గుర్తించేందుకు పర్యటించారు. ముందుగా ఏపీ సీడ్స్ వద్దకు చేరుకొని అక్కడ ఉన్న పార్కును అభివృద్ధి తుడా నిధులతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.అక్కడే స్వర్ణముఖి ఈట్ ఫుడ్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఇరువురు బైక్ పైన నగరంలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఇరువురు అక్కడికక్కడే అధికారులను పిలిపించి. డ్రైనేజీ మరమ్మతులు, త్రాగునీటి పైప్లైన్ల కోసం ఎస్టిమేషన్లు తయారుచేసి ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. అనంతరం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి చేరుకొని అక్కడి మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తుడా నిధులతో ఆస్పత్రి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని తుడా చైర్మన్ అధికారులకు ఆదేశించారు..జయ రామారావు వీధిలో పురాతన డ్రైనేజీ కాలువ ల ను ఆధునికరించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల ను డ్రైనేజ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి తుడా అధికారులను సన్మానించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తుడా నిధులతో పట్టణాన్ని ఆకర్షణయంగా చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన జరినామాలు ఉంటాయని హెచ్చరించారు. తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో డ్రైనేజీ కాలువ ల అభివృద్ధికి ఐదు కోట్లు నిధులు మంజూరు చేస్తామని, గ్రీనరీ డెవలప్మెంట్ వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తామని తెలిపారు.

## పి4 ద్వారా నిరుపేద కుటుంబాలకు బంగారు భవిష్యత్తు

**తాసిల్దార్ క్రాంతి కుమార్, ఎంపీడీవో ఉషారాణి**



**లక్కిరెడ్డిపల్లి జులై 25 (ప్రజా జ్యోతి)** లక్కి రెడ్డి పల్లె మండలం మద్దిరేవుల గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో ఉదయం పి4 సర్వే పై గ్రామ సభ నిర్వహించినారు. తాసిల్దార్ క్రాంతి కుమార్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉషారాణి మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలను గుర్తించాలని పేర్కొన్నారు. గ్రామంలో కనిష్టంగా ఉన్న ఇరవై శాతం నిరుపేద కుటుంబాల జాబితా దాదాపు 90 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించామని వీరిని గ్రామంలో పలుకుబడి, ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలను మార్గదర్శిగా గుర్తించి పలు సహాయ కార్యక్రమాలు వీరి ద్వారా కల్పించనున్నట్లు ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో తెలుపవలసినదిగా గ్రామస్థులకు వారు తెలపడం జరిగింది. సర్పంచి తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నత కుటుంబ సభ్యులను గుర్తించి వారిద్వారా నిరుపేదలకు ప్రభుత్వ సహకారంతో ఆర్థిక సహాయం విద్య ,వైద్య సదుపాయాలు కల్పించడం కోసం పి4 విధానం ప్రవేశ పెట్టడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రజనీష్ రెడ్డి, సిరిబాబు, వేణుగోపాల్ , అడ్వకేట్ వంశీ కృష్ణా సచివాలయ సిబ్బంది, నందిని, జిలాని,హరి ప్రసాద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం చేయాలి




**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** న్యాయవ్యవస్థ మరింతగా పటిష్టంగా పనిచేయడానికి మూల స్తంభాలైన న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని చేయాలని భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లాల కమిటీ డిమాండ్ చేసింది. భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాయచోటి కోర్టు మెయిన్ గేటు వద్ద న్యాయవాదులు ధర్నా చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, ఈ పార్లమెంటు సమావేశాలలోనే బిల్లు పెట్టి దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. ఈశ్వర్ డిమాండ్ చేశారు. కక్షిదారుల దారుల పక్షాన కేసును బలంగా వాదించినప్పుడు ప్రతివాదులుగా ఉన్నవారు న్యాయవాదులపై కక్ష పెంచుకొని వివిధ రూపాలలో దాడులకు తెగబడుతున్నారని దీనిని నివారించడానికి ప్రత్యేక చట్టం అవసరమని ఆయన అన్నారు. అనంతరం కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోర్టులలో మహిళా న్యాయవాదులకు ప్రత్యేక విశ్రాంతి గదులను నిర్మించాలని, న్యాయవాదుల అందరికీ ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని, కోర్టులలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తుల ఖాళీలను ప్రభుత్వ న్యాయవాదుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ప్రమాదవశాత్తు న్యాయవాదులు చనిపోతే ప్రభుత్వం బార్ కౌన్సిల్ కలిపి ఇప్పటివరకు ఇస్తున్న పది లక్షల రూపాయలను 20 లక్షలకు పెంచాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. న్యాయం వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని కోర్టులు అన్నిటికీ కూడా మౌలిక వసతులు అన్ని కల్పించాలని చట్టబద్ధ పాలన అమలు కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలన్నిటిని పై దృష్టి పెట్టి ఎప్పటినుంచో అ పరిష్కృతంగా ఉన్న ఈ సమస్యలన్నింటిపైన ప్రభుత్వం తగిన విధంగా పరిష్కరించాలని ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు.

# కృతిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

మినీ గోకులాల నిర్మాణాలు చేపట్టి తద్వారా పశువులకు పాడి రైతులకు ప్రభుత్వం మేలు చేస్తున్నాదన్న శాసనసభ్యులు ఎంజీఆర్

ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకానికి కూడా ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు...





**పాతపట్నం జూలై 25 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం మండలం సీది గ్రామంలో పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తున్న సంకరజాతి ఆడదూడల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రదర్శన వలన పాడి రైతుల్లో దూడలు పెంచడంలో బాగా అవగాహన కలిగి తద్వారా ఆడదూడలను మేలు జాతి పాడి ఆవులుగా తయారు చేసుకుని, వాటి ద్వారా పాల దిగుబడి పొంది తద్వారా ఆర్థికంగా పాడి రైతు ఎదగడానికి ఉపయోగపడుతుంది. కూటమి ప్రభుత్వం ఆడదూడలు ప్రత్యేకంగా జన్మించడానికి సెక్స్ సార్టెడ్ సెమిన్ అన్ని పశువైద్య కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు, దీని ద్వారా ఆడదూడల పెరిగి రైతుకు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని.ప్రతి పంచాయతీ పరిధిలో నీటి తొట్టెల నిర్మాణాలు చేపట్టి పశువులు నీరు త్రాగడానికి ప్రభుత్వ సేకరణ చేస్తుందని పశువులకు మినీ గోకులాల నిర్మాణాలు చేపట్టి తద్వారా పశువులకు పాడి రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుందని.ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకానికి కూడా ప్రభుత్వం పాడి రైతులకు చేయూతనిస్తుంది. 50%రాయితీపై ప్రభుత్వం పశుదాన పాడి రైతులు అందరికీ సరఫరా చేస్తుందని.75% రాయితే పశు గ్రాస విత్తనాలు రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఈవో డి యల్ డి ఏ సి హెచ్. సత్యప్రకాష్ , డి.డి.నరిసింహులు, ఎంపీడీవో, ఏడి, సిబ్బంది,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం**

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు**

**రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు**



**రాజంపేట ప్రజా జ్యోతి జూలై 25** రాజంపేట మండలం శేషమాంబ పురం గ్రామపంచాయతీపాప రాజు గారి పల్లెలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. నేడు శుక్రవారం రాజంపేట నియోజకవర్గం శేష మాంబాపురం గ్రామపంచాయతీ పాపరాజు గారి పల్లె నందు ఇంటింటికి సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయినా సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేస్తూ పింఛన్లు, గ్యాస్, తల్లికి వందనం రేషన్ కార్డులు, మరియు ఆగస్టు 15 నుండి ఆడవాళ్లకు ఉచిత బస్సు రైతులకు రైతు భరోసా, ఇంకా మరెన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను వారికి వివరించడం జరిగినది. అంతేకాకుండా 2047 కల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రపంచ పటంలో అగ్రస్థానం లో నిలబడే విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నారని ఆయన తెలియజేశారు. పాప రాజు గారి పల్లి గ్రామస్తులు త్రాగునీరు, రోడ్లు పలు సమస్యలను రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి దృష్టికి దృష్టికి తేవడం జరిగినది. ఆయన వారి సమస్యను సానుకూలంగా విని వెంటనే అధికారులకు ఫోన్ చేసి వారి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని వారు ఎదుట తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, సుబ్బరాజు, సూర్యనారాయణ రాజు, సురేష్ రాజు, భీమరాజు, మధుసూదన్ రాజు, పసుపులేటి శేఖర్, దొరబాబు, రవీంద్ర రాజు, వెంకటరామరాజు, రజని, మణి రాజు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# పాసి గంగుపేట గ్రామంలో సుపరిపాలనలో - తొలి అడుగు






### ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..

**పాతపట్నం జూలై 25 ప్రజా జ్యోతి న్యూస్..** ?? ఉచిత గ్యాస్ సిలిండర్ తో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి శాసనసభ్యులు మామిడి గోవిందరావు .. ??ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని కొనియాడిన ఎమ్మెల్యే ఎంజీఆర్.. ??సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే తొలగించేలా ముందుకు వెళుతున్నామని ఇది మంచి ప్రభుత్వం అనిపించేలా పనిచేస్తున్నామన్న ఎమ్మెల్యే.. పాతపట్నం మండలం పాసి గంగుపేట గ్రామ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తూ గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఒక సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యింది అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్తో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో తాము గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం "సూపరిపాలనలో తొలి అడుగు"

### మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి..





**సారవకోట, జూలై 25, ప్రజా జ్యోతి న్యూస్..** కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు జవాబుదారీతనంగా పాలన చేస్తోందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్ 6 ఇంచార్జి కత్తిరి వెంకటరమణ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా శుక్రవారం సారవకోట మండలం ఆగదల, గోపాలపురం, బుడితి, చీడిపూడి, జమాచక్రం, సత్రం తదితర గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాయా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అక్కడక్కడ వీధి దీపాలు, డ్రైన్స్, పెన్షన్స్ ,రేషన్ కార్డ్స్ వంటి సమస్యలపై విన్నవించారు. సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి సమస్యను పరిష్కరించేలా కృషిచేస్తానని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు.అనంతరం విలేకరులతో కత్తిరి వెంకటరమణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో విధ్వంసం, సంక్షేమం పేరుతో దోపిడీ, ప్రశ్నిస్తే అక్రమకేసులుగా సాగిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ పాలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పతనం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఆర్థిక వ్యవస్థపై దృష్టి పెట్టి మరో పక్క ప్రజలకు సంక్షేమాన్ని చేరు వచేస్తూ సుపరిపాలన సాగిస్తోందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేసేలా ప్రణాళిక రూపొందిం చిందని త్వరలోనే అమలుచేయడం జరుగు రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్, ప్రధాని నరేంద్రమోడీలు పనిచేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరికి మరింత మంచి జరిగనుందని కత్తి'రి స్పష్టం చేశారు. పెద్దసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిలీ బొప్పాయి నర్సరీలను అరికట్టాలి రైతు సంఘం డిమాండ్

**లసంబేపల్లి ప్రజాజ్యోతి జూలై 25** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామం నిందే వాండ్ల పల్లి కౌలు రైతు భాస్కర బొప్పాయి తోట ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పరిచయాలను చేయడం జరిగింద ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడు ఉపాధ్యక్షుడు డాక్టర్ కెవియన్ నాయుడు ప్రచార కార్యదర్శి అంజాద్ అలీ ఖాన్ సంబేపల్లి మండల గౌరవ అధ్యక్షులు అర్జున్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ నకిలీ బొప్పాయి నారు గతంలో కూడా కలికిరి తమ్ములపల్లి మదనపల్లి గుర్రంకొండ ప్రతిపరి మండలాలన్నీ కూడా నకిలీనారుతో ఎంతో నష్టపోయినారు అని ఈ జిల్లాలో మామిడి తోటలు మాదిరిగా బత్తాయి కూడా ఒక ముఖ్యమైన పంట మాదిరిగా ఉపయోగ చేస్తున్నారు అయితే ఈ నర్సరీ యజమానులు ఎవరి పేరుతో లైసెన్స్ ఉందో నర్సరీలను ఏ ఊరు కొనసాగిస్తున్నారో అర్థము కాకుండా అమాయకులైనటువంటి రైతులకు నకిలీనారు ముట్టజెప్పుతో నారు ఇచ్చినప్పుడు ఒక రసీదు గానీ రికార్డెడ్ గా ఒక ప్రూఫ్ ఏమీ కూడా రైతులకు ఇవ్వకుండా ఇలా ఇష్టానుసారంగా రైతులను మోసం చేస్తున్నారు ఇవన్నీ ఈ విధంగా ఉంటే అరాకొరా పంట చేతికొచ్చి మండీల దగ్గరికి పోయి తగిన గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలంటే మండి యజమానులతో నకిలీ మీడిటర్లు తయారై గిట్టుబాటు ధర కూడా చేతికి రాని పరిస్థితి ఎంతో ఉంది అదే చూస్తున్నాం నిన్న జరిగినటువంటి కోడూరు రాజంపేట నియోజకవర్గం మండి యజమానులతో కుమ్మక్కై రైతుకు గిట్టుబాటు ధర కల్పించలేదని రోడ్ల పైన నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అయితే మేము రైతు సంఘం జిల్లా వారీగా ఈ పంటకు సంబంధించిన అధికారులు ఎవరైతే ఉన్నారో ఈ నర్సరీలు ఎవరు కొనసాగిస్తున్నారు ఎవరి పేరుతో లైసెన్స్ ఉందో అధికారులు తగిన యాక్షన్ తీసుకొని నకిలీనారు అరికట్టి వారు నారు తీసుకున్న తక్షణం ఒక రసీదు ప్రకారం



రైతులకు అందజేసే విధంగా నర్సరీ వారిని అధికారులు చెప్పాల్సిన విషయం ఎంతైనా ఉంది అయితే గత సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా ఈ నర్సరీలు రైతులకు మోసం చేస్తే మేము రైతు సంఘం గా రైతుల పక్షాన పోరాటాల చేసి రైతుకు న్యాయం చేసే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం చేస్తామని ఈ సమావేశంలో ఆయన ప్రశ్నించారు

# జర్నలిస్టుల సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే ధ్యేయం

**ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**
**ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే**
**ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు**





**రాజంపేట ప్రజా జ్యోతి జూలై 25** జర్నలిస్టుల సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే ధ్యేయమని రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి అరవింద్ నేత్రాలయంలో డాక్టర్ అరవింద్ సహకారంతో వర్కింగ్ జర్నలిస్టులకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి, అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గౌనుపల్లి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డాక్టర్ అరవింద్ ఉచిత కంటి పరీక్షలు, దయాబెటిస్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు జర్నలిస్టులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని అరవింద్ హాస్పిటల్ లో కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచ్చోటి భాస్కర్, తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివ,సీనియర్ పాత్రికేయులు మలిశెట్టి సుబ్బ నరసింహులు,రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, కోశాధికారి సునీల్, కార్యనిర్వక కార్యదర్శి మండ్ల శ్రీహరి, కమిటీ సభ్యులు నరసింహ, నాగేంద్ర ప్రసాద్, రవి, కళ్యాణ్, మధుసూదన్, చామంచి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని మర్యాదపూర్వ కంగా కలిసిన గుమ్మనూరు నారాయణస్వామి






**గుంతకల్లు జూలై 25 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి ప్రజల నుండి ప్రోత్సాహకరమైన స్పందన లభిస్తోందని ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం పత్తికొండ సుపరిపాలన పర్యటనలో భాగంగా గుంతకల్లు రైల్వే గెస్ట్ హౌస్ కు వచ్చిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి బయలుదేరి స్వామివారి దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం మంత్రికి స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, బండారు ఆనంద్, టిడిపి మండల అధ్యక్షులు రామన్న చౌదరి, కౌన్సిలర్ కృపాకర్, కౌన్సిలర్ సుధాకర్,అంజి, మైనార్టీ నాయకులు గుజిరి మహమ్మద్ ఖాజా,టిడిపి నాయకులు చికెన్ జగన్, మాధవ్,ఓ. చంద్రయ్య, నందీశ్వర్,అరుణ,మల్లేష్,, రవికుమార్,అరుణ్ కుమార్, యుగంధర్,మాత్ర నాయక్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# గత ప్రభుత్వం పరిశ్రమలను తరిమికొట్టిందిరాష్ట్రంలో పరిశ్రమలు తిరిగి రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కష్టపడుతున్నారు

**చంద్రబాబు నాయుడు గారి విజన్ నచ్చిఆరు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏ ఈ ఆర్థిక పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ రాక.విద్య విలువలు తెలిసిన విద్యామంత్రి నారాలోకేష్ గారు**
**గాజుల ఖాదర్ బాషాతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శికుప్పంపరిశీలకులు**



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** ఐదు నిమిషాలు దావోస్లో చంద్రబాబు గారితో మాట్లాడి ఆయన విజన్ న చ్చి ఆరు.నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ ఆర్థిక పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ రావడం మరియు ఇతర పెద్ద దిగ్గజ కంపెనీల పారిశ్రామికవేత్తలు రావడం చంద్రబాబు నాయుడు గారి యొక్క గొప్పతనం అని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు. శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత ప్రభుత్వం పరిశ్రమలను తరిమి కొట్టిందని పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి చంద్రబాబు నాయుడు గారు రాత్రింప గళ్లు కష్టపడుతున్నారు అని తెలిపారు జగన్ ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులు ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారని మరియు ఏపీని సర్వనాశనంచేశారని పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో చంద్రబాబు నాయుడు గారు అభివృద్ధి సంక్షేమం వైపు నడిపిస్తున్నారని తెలిపారు ఒకప్పుడు చంద్రబాబు గారి కృషితో మైక్రోసాఫ్ట్ సంస్థ అమెరికా తర్వాత బయటిదేశాలలో తన మొదటి కార్యాల యాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఇప్పుడు అదే విధంగా లోకేష్ గారి కృషితో గూగుల్ సంస్థ అమెరికా తర్వాత బయటిదేశాలలో తన అతి పెద్ద డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేస్తుందని తెలిపారు మరొక పక్క తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ బాబు గారు విద్యాలయాలను విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడేలా తీర్చిదిద్దారని తెలిపారు కార్పొరేట్ విద్యాసంస్థల్ని తలదన్నేలా ఉన్న యూనిఫాం బూట్లు బెల్టు బ్యాగు పుస్తకాలతో ప్రభుత్వ విద్యార్థుల ఆత్మవిశ్వాసంతో చదువుల్లో పోటీ పడతామంటూ వస్తున్నారంటే దానికి గర్వకారణం నారా లోకేష్ బాబు గారు అని తెలిపారువిద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యానికి ఆటపాటలు ఎన్సిసి స్కూళ్ళలో అందుబాటులోకి తెచ్చారని తెలిపారు ఈ విధంగా విద్యార్థుల భవిష్యత్తు కొరకు నారా లోకేష్ బాబు గారు కష్టపడుతుంటే మరొకపక్క విదేశాలకు వెళ్లి పరిశ్రమలు తెచ్చి తద్వారా నిరుద్యోగ సమస్యలు నిర్మూలించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తుంటే ఆంధ్ర రాష్ట్రం పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందుతుందని మరొకపక్క విద్యార్థుల భావితరానికి భావి పౌరులు కాబట్టి విద్య విలువ తెలిసిన నారా లోకేష్ బాబు గారు తీర్చిదిద్దుతుంటే ఓర్వలేక వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేయడం వారికి సమంజసం కాదు అని హితవు పలికారు ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి మట్టి శ్రీనివాసులు నాయుడు జయరామిరెడ్డి శివారెడ్డి రోఫా ఇర్షాద్ మురళి తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్ లు సేవల ధరల వివరాల బోర్డులు డిసిప్లే చేయాలి

ప్రజా సంకల్ప వేదిక,రాష్ట్ర మీడియా అండ్ జర్నలిజం వైస్ ప్రెసిడెంట్,
జెరిపిటి వీరాంజనేయులు



**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 25** అన్నమయ్య జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు, దయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్ లు నిర్వహించే ప్రతీ ఒక్కరు ప్రజలకు తెలిసేవిధంగా సేవల ధరల వివరాల బోర్డులు తప్పనిసరిగా డిసిప్లే చేయాలని ప్రజా సంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా అండ్ జర్నలిజం వైస్ ప్రెసిడెంట్ వీరాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం-2002 రూల్ 2007, 2009 ప్రకారం ప్రతీ ఆసుపత్రులు, క్లినిక్ లు, దయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్ లు సేవకు వసూలు చేసే రేట్ల వివరాలను తెలుగు, ఆంగ్ల భాషలో రోగుల ప్రయోజనం కొరకు రిసెప్షన్ కౌంటర్ వద్ద కనిపించే విధంగా కంప్లైంట్ టోల్ ఫ్రీ నెంబర్ తో సహా ప్రదర్శించాలని యాజమాన్యాన్ని మరియు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతీ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం-2002లో పొందుపరచిన అనుబంధం 3 ప్రకారం ధరల బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మేనేజ్మెంట్ ప్రతీ సంవత్సరం జూలై 1వ తేదీన సేవల ధరలలో సవరణలు ఉంటే సరిచేసి సదరు జాబితాను రిసెప్షన్ కౌంటర్లో ప్రదర్శించాలి. ప్రతి క్లినిక్ లో వసూలు చేస్తున్న కన్సల్టింగ్ (ఎంట్రీ) ఫీజును సక్రమమా... అక్రమమా... తేల్చాలని, ఇప్పటికే జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు క్లినిక్ ను తొలగించాలని,నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ప్రైవేటు యాజమాన్యంపై వైద్య ఆరోగ్యశాఖ తక్షణ చర్యలు చేపట్టాలని, మౌలిక వసతులకు పూర్తిగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

## సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** మండిపల్లి సోదరుల సహకారంతో గ్రామంలో పూర్తిగా 100% త్రాగు నీటి సమస్యను పరిష్కరించాం - తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు,భూత్ ఇంచార్జ్ శివ ప్రసాద్ నాయుడుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాధవరం గ్రామం తుమ్మల గింజల గారిపల్లిలో బూతు కన్వీనర్ ( ఇంచార్జ్) జురుకు శివప్రసాద్ నాయుడు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి




అన్నమయ్య జిల్లా రాయచోటి లో ఈరోజు తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో కావలి డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు కావలి నుంచి బెంగళూరు వెళు తున్న బస్సు నెంబరు 260275 ఈరోజు ఉదయం బెంగళూరుకు వెళ్తుండగా రాయచోటి చెక్ పోస్ట్ సర్కిల్ వద్దకు రాగానే హఠాత్తుగా గుండెపోటు వచ్చినది. తన ప్రాణాలు పోతుండగా కూడా ఇతరులకు ప్రమాదం జరగకూడదని బస్సును చాకచక్యంగా రోడ్డు పక్కకు నడిపాడు ఈ ప్రమాదంలో డ్రైవరు ఎస్ కే యం రసూల్ మృతి చెందగా రోడ్డు పక్కన ఉన్న వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద స్థలానికి రాయచోటి ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి రెడ్డి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి డ్రైవర్ మృతదేహాన్ని స్థానిక రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ద

## పెంచిన సినిమా టికెట్ ధరలను ఉపసంహరించు కోవాలని డిప్యూటీ తాసిల్దార్ కు డివైఎఫ్ఐ వినతి

**థియేటర్ ఆవరణలో పార్కింగ్ వసూలు చేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలి**



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం హరిహర వీరమల్లు సినిమా టికెట్లు ధరలు పెంచుకోవడా నికి జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి పాత సినిమా టికెట్ ధరలను యధాతధంగా కొనసాగించా లని శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దారు నారాయణ స్వామి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం హోదాలో ఉంటూ సామాన్య ప్రజలకు వినోదం దూరం చేసే విధంగా సినిమా టికెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం ఇచ్చి సామాన్యులకు జేబులకు చిల్లుపడే విధంగా గా ఉంది ఇప్పుడే సామాన్య ప్రజలు నిత్యవసర సరుకులు అధిక ధరలతో చుక్కలు చూపిస్తూ వినోదాన్ని కూడా అందని ద్రాక్షలా చేయడం చాలా దారుణం సినిమా థియేటర్లలో సరైన మౌలిక సదుపాయాలు కల్పించని థియేటర్లపై కూడా చట్టపైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా థియేటర్ ఆవరణంలో పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని నిబంధన ఉన్నా కూడా నిబంధనలను ఉల్లంఘిస్తూ పార్కింగ్ వసూలు చేస్తూ థియేటర్ల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అదే విధంగా థియేటర్లో అమ్ముతున్న తినుబండారాలపై లోకల్ సంబంధించిన అమ్ముతూ వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ అన్ని విధాల సామాన్య ప్రజలను జేబులకు చిల్లులు పడే విధంగా చేస్తున్న ఈ థియేటర్ యాజమాన్య పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ( భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కిషోర్, జయరాం, మహి, నవి,లోకేష్ ,శివరాం పాల్గొన్నారు.

# పిఎండిఎస్ ఉపయోగించి రైతులలో మార్పు తెస్తున్న బ్రెడ్స్ సంస్థ.





**పాతపట్నం జూలై 25 ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం మండలం, బద్దుమర్రి పంచాయతీ, బద్దుమర్రి గ్రామం లో ఇద్దరు రైతులు అనగా బో నే యర్రయ్య ,బోనే నూకరాజు పిఎండిఎస్ పద్ధతి ప్రకారం విత్తనాలు వేయించడం జరిగింది. ఈ క్రమంలో శ్రీకాకుళం జిల్లాలోని నాలుగు మండలాలలో 82 గిరిజన గ్రామాలలో క్రియాశీలంగా పని చేస్తోంది. ముఖ్యంగా రెండు ప్రధాన అంశాలపై కార్యాచరణ చేపడుతోంది: సేంద్రియ వ్యవసాయం ,ప్రభుత్వ పథకాలపై అవగాహన, మద్దతు ప్రభుత్వాధికారుల సమన్వయం తో రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కల్పించి, ఐదు రకాల జాతులకు చెందిన 30 రకాల విత్తనాలను అందజేయడం జరిగింది.పిఎండిఎస్ ద్వారా భూమి కప్పివేయడం వల్ల కలుపు మొక్కలు పెరగకుండా నిరోధించబడుతుంది .సూర్యకాంతి భూమిపై నేరుగా పడకుండా నియంత్రించడం ద్వారా నేల తేమ నిలుపుతుంది- నేలకోతకు అనువుగా కాకుండా మృదువుగా ఉండే భూమి ఏర్పడుతుంది.మొక్కలు 100% ఆహారాన్ని తయారు చేసుకునే విధంగా మద్దతు అందుతుంది:పై భాగం ద్వారా 40% వేర్ల ద్వారా 30% మిగిలిన 30% శ్రావ్యాల రూపంలో భూమికి అందుతుంది ఈ శ్రావ్యాలు నేలలో బోర్లను, మట్టిని గుళ్ళగా మార్చి, సారవంతమైన నేల ఏర్పడేలా చేస్తాయి. పిఎండిఎస్ ద్వారా మెరుగైన దిగుబడి సాధ్యమవుతుంది.ఇది పశువులకు మెరుగైన మేతగా ఉపయోగపడుతుంది, ఫలితంగా పాల ఉత్పత్తి పెరుగుతుంది.దున్నిన పిఎండిఎస్ పచ్చిరొట్టగా మారి ప్రధాన పంటకు ఎరువుగా ఉపయోగపడుతుంది.మొక్క వేర్ల బొడుపుల్లో నత్రజని స్థాపక బ్యాక్టీరియా ఉండడం వల్ల భూమిలో నత్రజని శాతం పెరిగి, ప్రధాన పంటకు అవసరమైన పోషకాలు అందుతాయి.రైతు అభిప్రాయం ప్రకారం, పిఎండిఎస్ వేయకముందు: ప్రతి ఎకరాకు సగటుగా 23 బస్తాలు దిగుబడి.పిఎండిఎస్ వాడిన తర్వాత: అదే భూమి నుండి 26 బస్తాల కంటే ఎక్కువ దిగుబడి వచ్చినట్టు బోనే ఎర్రయ్య ,బోనే నూక రాజు తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో బ్రెడ్స్ సంస్థ సిబ్బంది యం. లవకుశోర్, కే.సూర్యనారాయణ, ఓ.నేతాజీ, కే.సంజీవరావు,దొర శ్యామ్, బోయిన రామచందరావు జీ. ప్రసాద రావు పాల్గొన్నారు..

# యస్వీయూలో మౌని సాహిత్యంపై విమర్శ గ్రంథాల ఆవిష్కరణ

**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఉపకులపతి కార్యాలయంలో డా? మౌని సాహిత్యంపై వచ్చిన రెండు విమర్శ గ్రంథాలను విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. సంస్కృత కేంద్రీయ విశ్వవిద్యాలయం డీన్, ఆచార్య దక్షిణామూర్తి, ప్రాచ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి. సి. వెంకటేశ్వర్లు, ప్రముఖ రచయిత కృష్ణస్వామి రాజు , చెన్నకేశవ నాయుడు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అప్పారావు తాను ఆవిష్కరించిన ' డా? మౌని సాహిత్యం- ఆధ్యాత్మికత' గ్రంథం గురించి రేఖామాత్రంగా ప్రస్తావించారు. మౌని యస్వీయూ తెలుగు విభాగంలో ఎం. ఏ., పీహెచ్ .డి. చేసి, తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగిగా వుంటూ శ్రీ వేంకటేశ్వర స్వామిపై ఎంతో గొప్పగా కీర్తనలు రాశారని, పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం ద్విపద కావ్యం రాశారని, ఆ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ ప్రముఖ దర్శకుడు అవధాని ఆముదాల మురళి రాసిన ఈ గ్రంథం పరిశోధకులకు , ఆధ్యాత్మికులకు చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఆవిష్కరణ



సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తాను ఆవిష్కరించిన ' డా? మౌని సాహిత్యం - సామాజికత ' గ్రంథం గురించి మాట్లాడుతూ, మౌని కవిత్వపు కత్తికి రెండు వైపులా పదును కనిపిస్తుందని, యువకుడుగా అభ్యుదయ సమాజాన్ని కోరుకున్నాడని, అందుకే నానీలు, హైకూలు, వెన్నెలమ్మ పదాలు వంటిని రాశారని, మంచి కథలు కూడా రాశారని, ఈ విమర్శ గ్రంథాన్ని రాసిన కొండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి మౌని గొప్పదనాన్ని విశదీకరించారని అన్నారు. రచయిత డా? మౌని మాట్లాడుతూ యస్వీయూలో ఉన్నత విద్య పూర్తిచేసి, ఇక్కడ ఉద్యోగం చేయలేదనే కొరత



ఈరోజుతో తీరిందని, తన పుస్తకం తాను చదువుకున్న విశ్వవిద్యాలయం అధికారులు ఆప్యాయంగా ఆవిష్కరణ చేయడం ఆనందంగా వుందన్నారు. ఈ విశ్వవిద్యాలయం వాతావరణం, తనను కవిగా మలచిందని , అందుకే 50 పైగా సాహిత్య గ్రంథాలు రాయగలిగానని అన్నారు. ఈ ఆవిష్కరణ సమావేశంలో యస్వీయూ డీన్లు ఆచార్య చంద్రాయుడు, కిశోర్, నరసింహా, ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వర్లు, పద్మావతి, శ్రీనివాసులు , పరిశోధకులు సంతోష్, సోమలింగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా నారా రోహిత్ పుట్టినరోజు వేడుకలు...



ప్రణీత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం





**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తెలుగు చిత్ర పరిశ్రమ కథానాయకుడు నారా రోహిత్ పుట్టినరోజు వేడుకలను ప్రణీత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారా రోహిత్ అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ నారా రోహిత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తిరుపతిలో స్థానికంగా ఉన్న రుయా ఆసుపత్రి వద్ద ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రణీత్ పెనుమాడు సూచనల మేరకు రుయా ఆసుపత్రి వద్ద భారీ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్న దాన కార్యక్రమంలో దాదాపుగా 800 మంది పాల్గొనీ అన్నసంతర్పణను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రణీత్ పెనుమాడు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదంతో నారా రోహిత్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అలాగే రాబోయే కాలంలో మరిన్ని మంచి చిత్రాల్లో నటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫౌండేషన్ సభ్యులు, నారా రోహిత్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పరిరక్షించి పర్యావరణాన్ని రక్షించాలి:






ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య
ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో 100 మొక్కలు
నాటిన తపస్ ఫౌండేషన్

**గుంతకల్లు జూలై 25 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి ఆ మొక్కను పరిరక్షించి పర్యావరణాన్ని రక్షించి భావితరాలకు పర్యావరణాన్ని అందించాలనిమంచి ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య అన్నారు.శుక్రవారం స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి )లో తపస్ ఫౌండేషన్ వారు 100 మొక్కలను నాటడం జరిగింది.తపస్ ఫౌండేషన్ వారు దేశ వ్యాప్తం గా రెండు లక్షల మొక్కలను నాటాలనే ధ్యేయంతో ప్రాజెక్ట్ అరణ్య పేరుతో ఈ కార్యక్రమా న్ని ప్రారంభించారు. అందులో భాగంగా తపస్ ఫౌండేషన్ మరియు ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) గుంతకల్లు సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాప కులు, ఎన్.సి.సి. క్యాడెట్స్ మరియు విద్యార్థులందరూ పాల్గొని కళాశాలలో ఆవరణ ములో 100 మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రారంభించినటువంటి తపస్ ఫౌండేషన్ వారిని అభినంది స్తూ విద్యార్థులు అందరూ కూడా ఇలాంటి కార్యక్రమాల లో పాల్గొని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను నాటి కాపాడినట్లయితే మన పర్యావరణం మెరుగుపడి ఆరోగ్యకరమైన సమాజం నిర్మించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎన్.సి.సి. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను గ్రామస్థాయిలో నిర్వహించా లని సూచించారు.తపస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ అరణ్య ఇన్చార్జి స్నేహదీప్ మాట్లాడు తూ ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో ఈ కార్యక్రమం చేపట్టినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది.అధ్యాపకులు,విద్యార్థు లు అందరూ ప్రాజెక్టు అరణ్య కార్యక్రమంలో ఉత్సాహం పాల్గొని విజయవంతం చేసారు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ. రవిశంకర్ శర్మ ఎన్.సి.సి అధికారి లెఫ్ట్ నెంట్. సి. బాలకృష్ణ, కామర్స్ అధ్యాపకులు రాఘవేంద్ర ప్రసాద్,కెమిస్ట్రీ అధ్యాపకులు జాకీర్ హుస్సేన్ ఇతర అధ్యాపకులు శివప్రసాద్, అల్తాఫ్, హుస్సేనయ్య, ఎన్.సి.సి. క్యాడెట్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకుడికి 10 వేలు ఆర్థిక సహాయం అందించిన గుమ్మనూరు నారాయణస్వామి




**గుంతకల్లు జూలై 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని వై టీ చెరువు గ్రామం టిడిపి సీనియర్ కార్యకర్త నజీర్ సబ్ పక్షవాతం అనారోగ్యంతో బాధపడు తున్నారని విషయం తెలుసుకున్న గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి శుక్రవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి 10,000 ఆర్థిక సాయం చేస్తూ, వైద్యం నిమిత్తం గోవాలోని కర్వర్ కు రవాణా ఖర్చులకు వాహనను ఏర్పాటు చేస్తూ, విద్య అనంతరం నజీర్ కూతురుకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా నజీర్ కుటుంబం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి,గుమ్మూరు నారాయణస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె ప్రగతి తుడా కర్తవ్యం..

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..
తుడా నిధులతో పల్లెలకు వెలుగులు..
శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి.



**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** పల్లె పల్లెలోనూ ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడమే తమ కర్తవ్యం అని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.. ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శ్రీకాళహస్తి మండలం కమ్మ కొత్తూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు. ప్రజలు తమ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కోరగా వెంటనే అధికారులను పిలిపించి సిసి రోడ్లు డ్రైనేజి ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన సభలో ఇరువురు మాట్లాడుతూ తుడా నిధులతోను, ఎమ్మెల్యే నిధులతోనూ ప్రతి గ్రామంలోనూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలియజేశారు. మరో రెండేళ్లలో గ్రామాల స్వరూపాన్ని పూర్తిగా మారుస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం దౌర్జన్యాలు రౌడీయిజం ఆక్రమణలకు పాల్పడిందని మండిపడ్డారు. అభివృద్ధి అభిమతంగా తాము పని చేస్తున్నామని స్పష్టం చేశారు.

## ప్రక్కిలంక డ్వాక్రా మహిళల ఆవేదన మా "సి ఎ"ఎవరు..??

అయోమయ స్థితిలో డ్వాక్రా గ్రూపులు
.రాజకీయ నాయకుల ప్రమేయంతో సి. ఎ. నియామకం గందరగోళం



**తాళ్లపూడి, జులై 25,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామానికి సంబంధించి విలేజ్ ఆర్గనైజేషన్ 2 ఎస్సీఏరియాలో పలుడ్వాక్రాగ్రూపులుఉన్నాయని ప్రస్తుతానికి ఆ గ్రూపులకు సి. ఎ. ఎవరు అనేది తెలియక అయోమయస్థితిలోఉన్నామని డ్వాక్రామహిళలులబోదిబోమంటున్నారు. ఒకపక్క వెలుగు కార్యాలయఅధికారులు మహిళలకు చేయూతనిచ్చే విధంగా డ్వాక్రా సంఘాల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలుమంజూరుచేస్తున్నప్పటికీ, సి ఎ కొరత వల్ల లోన్లు అందడంలేదని,లోన్లుపెట్టుకుని ఇప్పటికిమూడునెలలుకావస్తున్న నేటికీ లోన్లు మంజూరు కాలేదని డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అది కాకుండా సి ఎ నియామకంపై రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా ఎవరిని సి ఎ గానియమిం చాలోతెలియక అయోమయంలో పడ్డారని డ్వాక్రా సంఘాల మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## సమాచార హక్కు చట్టంపై వ్యాస రచన,క్విజ్ పోటీలు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ (కొట్టి రామం)జూలై 25.** పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఆంధ్రప్రదేశ్ కళాశాల కమిషనరేట్ వారి ఉత్తర్వుల మేరకు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై వ్యాసరచన, వక్తృత్వం, చర్చ (డిబేట్) క్విజ్ పోటీలను ఈ నెల 23 నుండి 25వ తేదీ వరకు నిర్వహించారు. సమాచార హక్కు చట్టం ఏర్పడి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ పోటీలు నిర్వహించారు. సమాచారం హక్కు చట్టం పై నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ ,అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, అధ్యాపకులు డాక్టర్ వి విజయలక్ష్మి, బి రామలక్ష్మి,వి శిరీష,కె పార్థసారథి , యం శిరీష ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తున్న కాశినాయన రిమండల ఎంఈఓలపై చర్యలు తీసుకోవాలి

-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్.

**బద్వేల్ జూలై 25 (ప్రజా జ్యోతి న్యూస్)** విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న కాశినాయన మండల విద్యాశాఖ అధికారులపై జిల్లా విద్యాశాఖ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలంలో ప్రభుత్వ సొమ్మును జీతంగా తీసుకుంటూ, తీసుకుంటున్న జీతానికి న్యాయం చేయకుండా మండల విద్యాశాఖ అధికారి ఓ.నిర్మల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కలసపాడు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ, కాశినాయన మండల విద్యాశాఖ అధికారి -1 గా పని చేస్తున్న ప్రేమ్ సాగర్, కాశి నాయన మండల విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్న నిర్మల లకు మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల కాశినాయన మండల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఎంఈఓ 2 గా వ్యవహరిస్తున్న నిర్మల పాఠశాలల పర్యవేక్షణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎంఈఓ లు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సైతం సక్రమంగా హాజరు కావడం లేదని ఆరోపించారు. మండలంలోని సింగిల్ టీచర్ పాఠశాలల ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆ పాఠశాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదన్నారు. తత్ఫలితంగా పాఠశాలను మూతపడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మండలానికి విద్యాశాఖ అధికారిణి ఎంఈఓ కార్యాలయానికి సక్రమంగా రాకపోవడం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన సమయపాలన పాటించకపోవడం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించటమేనని ఆయన ఆరోపించారు. సదరు విద్యాశాఖ అధికారి వైఖరి వల్ల దళిత సామాజిక వర్గానికి చెందిన పేదలు నివసించే వరికుంట్ల ఎస్సీ కాలనీలో పాఠశాలలో టీచర్లు లేక విద్యార్థులకు చదువులు చెప్పే గురువులు కరువయ్యారని విమర్శించారు. మండల పరిధిలోని టీచర్లు వ్యక్తిగత పనుల నిమిత్తం ఎంఈఓ అనుమతితో సెలవు తీసుకున్నప్పటికీ సెలవులు తీసుకున్న ఉపాధ్యాయుల స్థానంలో పాఠశాలలకు బోధించుటకు వీలుగా ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయులను కూడా నియమించడంలేదని విమర్శించారు. మండల విద్యాశాఖ పనితీరు సక్రమంగా లేకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఇటీవలే రెండు మూడు సార్లు మండలాన్ని సందర్శించారన్నారు. అయినప్పటికీ వారిలో ఎలాంటి మార్పు లేదన్నారు. ఎంఈఓలు మండలంలో బాధ్యతలు చేపట్టిన



నాటినుండి చాలా స్కూళ్లు తిరోగమనం వైపు నడుస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాశినాయన మండలం విద్యాశాఖ అధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని మండలంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయుటకు తగిన చర్యలు తీసుకోనవలసిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# కరకంబాడి గ్రామాభివృద్ధికి కోటి 50 లక్షలు తుడా నిధులు..







తుడా చైర్మన్ డాలస్ దివాకర్ రెడ్డి హామీ..

తిరుపతి తారక రామానగర్ లో ఫ్లాట్స్ రియరిఫికేషన్ చేయిస్తాం.

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి.

**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రేణిగుంట మండలం లో మేజర్ పంచాయతీ అయిన కరకంబాడి అభివృద్ధికి కోటి 50 లక్షల రూపాయలను తుడా నిధులను వెచ్చిస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వెల్లడించారు. ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శుక్రవారం కరకంబాడి పంచాయతీ తారకరామా నగర్ లో పర్యటించారు. డ్రైనేజీ వ్యవస్థ లేక సరైన రోడ్లు లేక ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలియజేశారు దీంతో చెల్లించిపోయిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కరకంబాడి తారకరామా నగర్ అభివృద్ధికి కోటి యాభై లక్షల తుడా నిధులను వెచ్చించి అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కూడా చైర్మన్ హామీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. యువకుడు ఉత్సాహవంతుడైన డాలర్ దివాకర్ రెడ్డి కూడా చైర్మన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. గత వైసిపి హయాంలో తిరుపతి నుంచి వచ్చిన కొందరు వైసీపీ నాయకులు అనేక మంది స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి ప్లాట్లను ఆక్రమించుకున్నారని తెలియజేశారు. వారి ఆటలు కట్టిస్తామని మరోసారి ఫ్లాట్స్ రీ వెరిఫికేషన్ చేయించి అర్హులకు అందజేస్తామని హామీ ఇచ్చారు

# డిజిటల్ దోపిడీకి చెక్ పెట్టే వినియోగదారుల హక్కుల బిల్లు

పలు సవరణలు సూచిస్తూ వైసిపి ఎంపి ప్రైవేటు మెంబరు బిల్లు

**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** డిజిటల్ యుగంలో వస్తున్న కొత్త సవాళ్లను, అన్యాయమైన వ్యాపార పద్ధతులను ఎదుర్కొనేందుకు 2019 నాటి వినియోగదారుల రక్షణ చట్టాన్ని మరింత బలోపేతం చేసేందుకు పలు సవరణలు సూచిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి లోక్ సభలో ప్రైవేటు మెంబరు బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ చట్టంలోని సెక్షన్ 2కి పలు సవరణలు చేయడం ద్వారా "అన్యాయమైన వ్యాపార పద్ధతులు" అనే నిర్వచనంలో కొత్త అంశాలను చేరుస్తుంది అని తెలిపారు. ముఖ్యమైన షరతులు, నిబంధనలు లేదా చెల్లించాల్సిన రుసుములను దాచిపెట్టడం, వ్యాపారం చేసేటప్పుడు, దానితో సంబంధం ఉన్న ముఖ్యమైన షరతులు, నిబంధనలు లేదా రుసుములను స్పష్టంగా చెప్పకపోవడం, డిమాండ్ బట్టి ధరలు మారడం, సర్‌ఛార్జ్ లాంటివి, వ్యక్తులను బట్టి ధరలు మారడం, వంటి వాటి గురించి చెప్పకపోవడం, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో, ఇ-కామర్స్‌లో సైట్లలో ధరలు, షరతులు స్పష్టంగా ఉండకపోవడం దీనివల్ల వినియోగదారులు మోసపోకుండా కాపాడటానికి ఈ సవరణ అవసరమని చెప్పారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ ఇప్పుడు మార్కెటింగ్, అమ్మకాల్లో ఎక్కువగా వాడుతున్నారని అందువలన వినియోగదారుల నిర్ణయాలను అనవసరంగా ప్రభావితం చేసి, వారికి ఉన్న ఎంపికలను తగ్గించవచ్చని తెలిపారు. ఇలాంటి వాటి నుంచి వినియోగదారులను రక్షించడానికి ఈ సవరణ సహాయపడుతుందని తెలిపారు. సబ్‌స్క్రిప్షన్‌లను రద్దు చేయడానికి, వస్తువులను తిరిగి ఇవ్వడానికి లేదా సేవలను వదులుకోవడానికి వినియోగదారులకు అనవసరమైన, సంక్లిష్టమైన అడ్డంకులను సృష్టిస్తున్నారని తెలిపారు. డిజిటల్ సబ్‌స్క్రిప్షన్‌లు, ఆన్‌లైన్ కొనుగోళ్లలో ఈ సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. అందువలన సేవలను రద్దు చేయడం లేదా వస్తువులను తిరిగి ఇవ్వడం చాలా కష్టంగా మారుతోందని. వినియోగదారుల వ్యవహారాల శాఖ డేటా ప్రకారం, ఇ-కామర్స్ కంపెనీలపై లక్షల కొద్దీ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిలో చాలా వరకు సేవలో లోపాలు, తప్పుడు లేదా పాడైన ఉత్పత్తులు, డబ్బు తిరిగి రాకపోవడం, డెలివరీ ఆలస్యం వంటివి ఉన్నాయని ఈ సమస్యలను పరిష్కరించడానికి ఈ సవరణ అవసరమని పేర్కొన్నారు. ఈ సవరణల ఆవశ్యకత గురించి తిరుపతి ఎంపి గురుమూర్తి వివరిస్తూ 2019 నాటి వినియోగదారుల రక్షణ చట్టం మంచిదే అయినా, డిజిటల్ టెక్నాలజీలు, ఇ-కామర్స్ వేగంగా అభివృద్ధి చెందడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయన్నారు. భారతదేశంలో 2020



నాటికి 692 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులు ఉండగా, 2025 నాటికి ఈ సంఖ్య 900 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా అని అన్నారు. ఈ పెరుగుదల వినియోగదారుల రక్షణ చట్టాన్ని అప్‌డేట్ చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోందని తెలిపారు. ఈ సవరణలు డిజిటల్ యుగంలో న్యాయమైన వ్యాపార పద్ధతులను నిర్ధారించడానికి ఒక ముందడుగు అని అన్నారు. "అన్యాయమైన వ్యాపార పద్ధతులు" అనే నిర్వచనాన్ని విస్తరించడం ద్వారా, మరింత పారదర్శకమైన, నైతికమైన, వినియోగదారులకు అనుకూలమైన డిజిటల్ మార్కెట్‌ను సృష్టించాలని ఈ బిల్లు లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇది వినియోగదారుల హక్కులను కాపాడటమే కాకుండా, డిజిటల్ వాణిజ్యంపై నమ్మకాన్ని పెంచి, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

# విద్యార్థులే దేశ భవిష్యత్తు....

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి...

చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..

తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి...





**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఏర్పేడు మండలం మునగల పాల్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు తమ పాఠశాలకు గ్రౌండ్ లేదని తెలియజేయడంతో వెంటనే శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఎకరా స్థలం గ్రౌండ్ కు కేటాయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రౌండ్ కు కావలసిన వసతులు. క్రీడ సామాగ్రి తూడ నుంచి అందజేస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సభలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నా సంకల్పంతో వారికి కావలసిన శిక్షణ ఆట వస్తువులు ఇవ్వడానికి తుడా నిర్ణయించిందని తెలియజేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికి అహర్నిశలు లేదా శ్రమిస్తున్నారని ఆయన శ్రమలో భాగం పంచుకోవడానికి తుడా తనవంతుగా విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందిస్తుందని తెలియజేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అడిగిన గ్రౌండ్ రెండు నెలల్లో ఏర్పాటు చేస్తామని తుడా ఆధ్వర్యంలో మరో ఆరు నెలల్లో పూర్తి సదుపాయాలతో గ్రౌండ్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలని సూచించారు.

## జాయింట్ పట్టాదారులు భూ విభజన కోసం డిసెంబర్ 31 వరకు అవకాశం

**విభజన కోసం చెల్లించాల్సిన రూ .500 రుసుము మాఫీ తహసిల్దార్ లక్ష్మి లావణ్య**



**తాళ్లపూడి, జులై25, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలము లో రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో జాయింట్ పట్టదారులుగా నమోదు అయిన భూయ జమానులు తమభూములను వ్యక్తి గతంగా విభజించు కునేందుకు 2025 డిసెంబర్ 31 వ తేదీ వరకు అవకాశం కల్పించబడిందని తహసిల్దార్ లక్ష్మీ లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ క్రమంలో భూవిభజన కోసం సాధారణంగా వసూలు చేసే 500 ప్రభుత్వరుసుమును పూర్తిగా మాఫీ చేయబడిందని భూయజమానులు కేవలం 50 రూపాయలు నామ మాత్రపుదరఖాస్తురు సుమును గ్రామ సచివాలయంలో చెల్లించిడి సెంబర్ 31వ తేదీలోపుదరఖాస్తుచేసుకోవలసిందిగాసూచించారు ఈ ప్రత్యేక అవకాశం ద్వారా జాయింట్ పట్టాదారులు తమభూములను విడిగా నమోదు చేసుకుని అన్నదాత సుఖీభవ తల్లికి వందనం వంటి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతనుపొందవచ్చని తాహసిల్దార్ తెలియజేశారు ఇప్పటికేఆపథకాలఅమలులోజాయింట్ పట్టాల వల్ల అర్హత రాని వ్యవసాయ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు అన్నదాత సుఖీభవ పథకానికి ఇబ్బంది కిగురవుతున్నరైతులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేస్తే వారికి తొలి ప్రాధాన్యతమిస్తూ పరిష్కరిస్తామనితెలియజేశారు

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా డ్రైనేజీ పూడిక తీత



**తాళ్లపూడి ,జూలై 25, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక సర్పంచ్ యాళ్ళస్వప్నఆదేశాల మేరకు వర్షాకాలం దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా డ్రైనేజీ లలో పూడిక తీసే పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పంచాయితీ కార్యదర్శి నందిరాజు మాట్లాడుతూ ప్రక్కలంక పంచాయతీపరిధిలో గల ప్రక్కిలంక భూరులంక, పైడిమెట్ట గ్రామాలలో ప్రజలకు ఎటువంటిఇబ్బందికలగకుండా దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని డ్రైనేజీ లలో మురుగునీరు నిల్వ ఉండకుండా పూడిక తీసే పనులు వేగవంతం చేయడం జరుగుతుందని పలుచోట్ల డ్రైనేజ్ వాల్స్ ఆనుకొని తుప్పలు ఉండడం వలన వాటినితొలగించడంజరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు ఉన్నారు

## జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయండి

**- లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు..**



**కొత్తూరు జూలై 25 ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండలంలోని నివగాం, నేరడి పంచాయతీల్లో శుక్రవారం నాడు కేంద్ర బృందం పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం కమిటీ సభ్యులతో పాటు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొని మండలంలోని పలువురి సర్పంచ్లు, రైతులు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి రైతుల దయనీయ పరిస్థితినీ వివరిస్తూ, ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయడం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ విషయం పై కేంద్ర బృందం కమిటీ సభ్యులు సానుకూలంగా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు తో పాటు అవార్డు ఎన్.జి..ఓ డైరెక్టర్ గేదెల మన్మధ రావు, రేగేటి కన్నయ్య స్వామి, ఎంపిటిసి బిల్లింగి కృష్ణవేణి, టోంపల వెంకట్రావు,సంజీవరావు, రాకేష్ కమలహాసన్ మొదలగువారు ఉన్నారు.

## సంతోషి మాత ఆలయంలో శ్రావణ శోభ

**- వేద మంత్రోర్చనలతో ప్రత్యేక అభిషేకాలు ,కుంకుమ పూజలు**

**- అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రావణమాసం హిందువులకు పవిత్రమైన మాసం. శ్రావణమాసం లో వచ్చే ప్రతీ రోజు ప్రత్యేకమైనది . అటువంటి శ్రావణమాస మొదటి శుక్రవారం ప్రారంభం కావడం తో పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ సంతోషి మాత ఆలయంలో శ్రావణ మాస పూజలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర,సంతోషి మాతా ఆలయ ప్రధాన అర్చకులు అయినటువంటి ఆరవిల్లి శేఖర్ శర్మ అమ్మవారికి వేద మంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు ,విశేష పుష్పాలంకరణ ,కుంకుమ పూజలు ,అష్టోత్తర శతనామార్చన కుంకుమ పూజ చేశారు. మొదటి శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణం చేరుకుని కుంకుమ పూజలో పాల్గొన్నారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా శ్రావణ మాస శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ మాట్లాడుతూ శ్రావణమాసం అన్ని మాసాలలో కల్లా అత్యంత పవిత్రమైనది అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో ఈ మాసం లో అమ్మవారిని పూజిస్తే కష్టాలు తొలగి సకల సౌభాగ్యాలు ,ఆయురారోగ్యాలు పొందవచ్చునని తెలిపారు

## విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**- తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన సంఘ ప్రతినిధులు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు, కుటుంబ పింఛనుదార్లకు శాశ్వత భవన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు స్థానిక తహశీల్దార్ వెంకటేష్ రామానుజులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఆర్.వెంకటేష్ సంఘ సభ్యులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నాళం పైడిరాజు, పి.ఎస్. ప్రకాశరావు,బలివాడ గోవిందరావు, వి.సూర్యారావు,పి.దివాకర్ పాత్రో,వి.వి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్‌లో ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఎస్ రాజు నిత్యం వైఎస్ జగన్‌పైన,వైకాపా నేతల పైనా అనుచిత వ్యాఖ్యలు చేయటం మానుకోవాలి.

వైకాపా ఎస్సీ,ఎస్టీ, యువజన విభాగం నాయకులు.

**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** ఎస్సీ రిజర్వేషన్‌లో ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఎస్ రాజు నిత్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పైనా అనుచిత వ్యాఖ్యలు చేయటం మానుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ, యువజన విభాగం నాయకు లు అన్నారు.శు క్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఉద్దేశించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టి,యువజన విభాగం నాయకులు మాట్లాడుతూ ఇటీవల రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో 14 ఏళ్ల దళిత మైనర్ బాలికపై సామూ హిక అత్యాచారం జరిగితే చివరకు ఆ బాలిక మగ బిడ్డను జన్మనిచ్చింది.ఈ విషయం తెలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, యువజన విభాగం నేతలు బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తల్లిబిడ్డకు న్యాయం చేయా లంటూ అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు.ఇదే సమయంలో మడకశిరకు హోంమంత్రి అనిత వస్తున్నా రని తెలిసి.. ఆ దళిత బాలికకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో మంత్రి పర్యటనను అడ్డుకుంటామని మా పార్టీ యువజన విభాగం అనంతపు రం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. పోలీసులను అడ్డుపెట్టి అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. సాకే చంద్రను మాత్రమే కాదు.. ఎస్సీ, ఎస్టీ నేతలను కూడా గృహ నిర్బంధం చేశారు.ఇదే సమయంలో మడకశిరకు మంత్రి వచ్చిన సందర్భంగా బహిరంగ సభలో ఎంఎస్ రాజు పరుషపదజాలంతో మాట్లాడారు.దళిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని మా పార్టీ ఎస్సీ,ఎస్టీ నేతలు ప్రయత్నిస్తే వాళ్లను సన్నాసు లు.. మడకశిరకు వచ్చి వెళ్లగలరా? అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.ఎంఎస్ రాజు ఒక ఎమ్మెల్యే. అది కూడా దళిత ఎమ్మెల్యే. దళితులకు న్యాయం జరిగేలా చూడాల్సిందిపోయి దళితుల పక్షాన నిలుస్తున్న మా పార్టీ నేతలపై అసభ్య పదజాలంతో మాట్లాడారు.కానీ నిన్న అనంతపురంలో కొంత మంది టీడీపీ నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టి మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.ఎంఎస్ రాజుని మరోసారి హెచ్చరిస్తు న్నాం.నువ్వు దళిత ఎమ్మెల్యే వి. చేతనైతే దళితులకు అన్యాయం జరిగితే వాళ్ల పక్షాన నిలబడు. అంతేగానీ దళిత,గిరిజన ప్రజాప్రతినిధు లు,నాయకులపై మాట్లాడడం మానుకోవాలి,ఎమ్మెస్ రాజు నీవు ఎమ్మెల్యేవి మాత్రమే కాదు.. పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడి వి. అలాంటప్పుడు సమాజం లో ఎలా మాట్లాడాలో తెలుసుకోండి.నోటికొచ్చినట్లు ఇష్టానుసారంగా ఏదో జగన్ ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిడితే చంద్రబాబు దగ్గరో.. లోకేష్ దగ్గరో మార్కులు పడతాయనుకుంటే వాళ్లకు ఊడిగం చేయ్.. అంతేగానీ దళిత,గిరిజనుల పక్షాన పోరాటం చేస్తున్న మాపై దళితులకు,గిరిజనులకు అన్యాయం జరుగుతుంటే ప్రశ్నించవా? నీ మడకశిర నియోజకవర్గం శ్రీసత్యసాయి జిల్లాలోనే ఉంది. అదే జిల్లాలో నే రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లి ఉంది. మరి దళిత మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఏనాడైనా ప్రశ్నించా వా? కనీసం బాలికను ఓ



ప్రజాప్రతినిధిగా పరామర్శించా వా? ఈ రోజు దళిత బాలికకు, బిడ్డకు న్యాయం జరగాలని మేం కోరితే మాపై విమర్శలు చేయడమే కాకుండా నీ పార్టీ నాయకులతో మాట్లాడిస్తావా?దళిత జాతి వల్లే నీవు ఎమ్మెల్యే అయ్యావు.ఈ రోజు అదే దళితుల పక్షాన నిలబడ కుండా కళ్ళు మూసుకున్నార న్నారు.నీ పద్ధతి మారకపోతే భవిష్యత్‌లో దళితులే నీకు తగిన బుద్ధి చెబుతారు అన్నారు.నీ పార్టీ నేతల ఉడత ఊపులకు భయపడేవాళ్లు ఎవరూ లేరు.నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మేం కూడా మర్యాదగా ప్రవర్తిస్తాం. నోరు అదుపు తప్పితే మేం కూడా నీలాగే రియాక్ట్ అవుతాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ నియోజవర్గ అధ్యక్షుడు కొనకొండ్ల అంజి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, ఎస్ సి సెల్ పట్టణ ఉపాధ్యక్షు లు మోపూరి రాజశేఖర్, యువజన విభాగం గుంతకల్లు నియోజవర్గ అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్ ,పట్టణ అధ్యక్షుడు మనోజ్ కుమార్, మండల అధ్యక్షుడు శాంతా నాయుడు,ఉపాధ్యక్షులు షేక్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి అనిల్ కుమార్,ఎగ్జిక్యూటివ్ నెంబర్ మైనుద్దీన్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ ఆరోగ్యం బాగుండాలని పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో 1116 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు







**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి,పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని ఆరోగ్యం కుదుటపడి ఇంటికి రావాలని మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ముద్రగడ కుటుంబీకుల ఇలవేల్పు శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 1,116 కొబ్బరికాయలు ముద్రగడ అభిమానులు చేతుల మీదుగా కొట్టారు.ముందుగా ముద్రగడ సతీమణి పద్మావతి శ్రీ నూకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టె కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పెంటకోట నాగబాబు మాట్లాడుతూ ముద్రగడ ఆరోగ్యం నిలకడగా ఉందని, ముద్రగడ అభిమానులు ఎవరూ అధైర్య పడద్దని,త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకుంటారని తెలిపారు. అలాగే కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో, శ్రీ వన దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో,చిల్లంగి చింతల తోటలో ఉన్న శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ముద్రగడ అభిమానులు ఆయన ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం గ్రామాల్లో ఉన్న ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

# జగ్గంపేటశాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ,







**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మరియు ప్రతిపాదు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభలు జగ్గంపేట మండలం రామవరం వద్ద నిర్మించిన పురుషోత్తపట్న ఎత్తిపోతల పథకం నకు చెందిన పంపు హౌస్ నుండి గోదావరి జలాలను ఏలేరు విడుదల చేశారు. గోదావరి నదిని , ఏలేరు నదికి అనుసంధానం చేస్తూ సీతానగరం మండలం పురుషోత్తపట్నం వద్ద పోలవరం ఎడమ కాలవపై నిర్మించిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకముకు చెందిన రామవరం పంప్ హౌస్ నుండి గోదావరి నది జలాలను ఏలేరు నదికి పంపించడం ద్వారా మెట్ట నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయాలి అనే లక్ష్యంతో చంద్రబాబు ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని నెహ్రూ అన్నారు... మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, మరియు విశాఖపట్నం ప్రజలకు త్రాగునీరు అందించాలి అనే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే మళ్ళీ ఏలేరు ప్రాజెక్ట్. నిండుకుండలా మారనుంది అన్నారు...నీటిని విడుదల చేసే ముందుగా స్థానిక రైతాంగంతో కలిసి ఎమ్మెల్యేలు గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు, వైస్ చైర్మన్, ఎన్డీయే కూటమి శ్రేణులు, నీటిపారుదల శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

: వైద్యుడు జీవన్ పాలకొల్లు మండలం లంకలకోడేరు లో అవగాహన సదస్సు
జాతీయ డెంగ్యూ మాస ఉత్సవాల్లో భాగంగా డెంగ్యూ వ్యాధి పై ప్రదర్శన
ఇంటి పరిసరాల్లో నీటి నిలువ లేకుండా జాగ్రత్తలు పాటించాలి
ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం రేడే పాటించడం ద్వారా వ్యాధులు దూరం

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, జూలై -25 :** పరిసరాలను పరిశుభ్రంగా పొడిగా ఉంచుకోవాలని తద్వారా ప్రమాదకర జ్వరాల నుండి బయటపడవచ్చు అని పాలకొల్లు మండలం లంకలకోడేరు పి.హెచ్.సి వైద్యుడు డాక్టర్ ఎం.నవ్య జీవన్ అన్నారు.లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో లంకలకోడేరులో జాతీయ డెంగ్యూ మాషోత్సవంల్లో భాగంగా డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్య జీవన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని దాని ద్వారా డెంగ్యూ వ్యాధి నుంచి రక్షింపబడతారని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు మాట్లాడుతూ దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గన్యా, బోద వ్యాధి, మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు ప్రబలుతాయని, ఈ వ్యాధులు బారిన పడకుండా ఉండుటకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తద్వారా దోమలు నివారించవచ్చని తెలిపారు, ఎవరికైనా జ్వర




లక్షణాలు ఉంటే వెంటనే ఆశా కార్యకర్తను. ఏ.ఎన్. ఎం, ఎం ఎల్ హెచ్ పి లను, సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పి హెచ్ ఎన్ పి.ఎలిజిబెత్, సూపర్వైజర్ ఎస్కే అమలేశ్వరరావు, ఎం దివాకర్ బాబు, టి హరిబాబు, ఎల్ టి ప్రసాద్, మార్తమ్మ, సుశీల, రోజా కమల, సుజ్ఞానమని, ఆశా కార్యకర్తలు, ట్రైనీ జిఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఈ నెల 27 బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లె జులై 25 (ప్రజా జ్యోతి)** ఈనెల 27న ఆదివారం ఉదయం 9 గంటలకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంను స్థానిక మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి నివాసంలో నిర్వహించ తలపెట్టినట్లు స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య శుక్రవారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి గారు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు ,సర్పంచులు, మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీ సభ్యులు ,వార్డ్ మెంబర్లు, ఉపసర్పంచులు, మాజీ ఉప సర్పంచ్లు , వైఎస్ఆర్సిపి మండల కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వితంతువులు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్

లక్కిరెడ్డిపల్లె డిప్యూటీ తహసిల్దార్ రెడ్డన్న




**లక్కిరెడ్డిపల్లె, జూలై 25 (ప్రజా జ్యోతి)** ఈనెల 26 నుండి మండలంలోని అన్ని చౌక దుకాణము పరిధిలోని రేషన్ డీలర్లు ..వృద్ధులుకు , వికలాంగులుకు ,వితంతువులు వంటి వారికి ఇంటి వద్దకే వెళ్లి వేలు ముద్రలు వేయించుకొని రేషన్ పంపిణీ చేయాలని డిప్యూటీ తహసిల్దార్ రెడ్డన్న పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించి వేలిముద్రలు పడని వారి జాబితా ఆధారంగా ప్రతి ఒక్కరు కూడా బియ్యం, చక్కెర వంటి నిత్యవసర సరుకులను వారి ఇంటి వద్దకే వెళ్లి తప్పకుండా పంపిణీ చేపట్టాలని ఆయన సూచించారు. ఇంకను గోదాము నుండి బియ్యం తీసుకెళ్లని వారు రేషన్ షాపుకు తీసుకెళ్లాలని,లేని పక్షంలో డీలర్ వద్ద బ్యాక్లాగ్ గా నిలిచిపోయిన బియ్యం చక్కెరను తప్పక పంపిణీ చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఒకటవ తారీఖు నుండి సాధారణంగా మిగతా వారికి 15వ తేదీ వరకు పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు.అనంతరం ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జూలై 30 తేదీ లోపు ఈకేవైసీ నమోదు ప్రక్రియను కూడా పూర్తి చేయాల్సిన బాధ్యత అన్నారు. పంపిణీ తో పాటు ఈ కేవైసీ ఇంకా చేయించుకునే వారిని వెంటనే చేయించుకునేలా వేలిముద్రలు వేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్, రేషన్ డీలర్లు, వీఆర్వోలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం

- ఏ .డి. ఏ వడ్డాది శ్రీనివాసరావు




**లావేరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** లావేరు మండలం, తాళ్లవలస రైతు సేవా కేంద్రంలో రణస్థలం వ్యవసాయ సహాయ సంచాలకులు వడ్డాది శ్రీనివాసరావు సమక్షంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది అయినటువంటి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ వి. ఏ. ఏ, ఎన్.ఎం.ఎన్.ఎఫ్ ప్రోగ్రాం పైన రెండవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.టి.ఎం. ఏ డీపీడీ వెంకటేశ్వరరావు , ఎన్.ఎఫ్. ఏ శివకృష్ణ , సంజీవరావు,జిల్లా ట్రైనింగ్ టీం సిబ్బందికి శిక్షణ అందించారు. మొత్తం మూడు రోజుల ట్రైనింగ్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయ విధానం, ప్రకృతి వ్యవసాయ ఉపయోగం, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో చేయవలసిన పనులు , ప్రస్తుత వ్యవసాయ విధానములో మార్పులకు సంబంధించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు అన్ని పంటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించేలా వ్యవసాయ సిబ్బంది ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని శ్రీనివాస రావు వివరించారు. అనంతరం ప్రాజెక్ట్ ఎడ్యుకేట్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పై విషయాలు పై శిక్షణ అందజేశారు. వీటితోపాటు ఇతర అన్ని అంశాలలో శిక్షణను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు మహేష్ నాయుడు , వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు యువకుల ప్రాణాలు కాపాడిన బాపట్ల జిల్లా పోలీసులు



**బాపట్ల జులై 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వాడరేవు బీచ్‌లో అలల తాకిడితో సముద్రంలో కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను చీరాల రూరల్ పోలీసులు, గజఈతగాళ్లు సజీవంగా రక్షించారు. డ్రోన్ కెమెరా ద్వారా సంఘటనను గుర్తించిన ఎస్.ఐ చంద్రశేఖర్, వెంటనే స్పందించి పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్లను అప్రమత్తం చేశారు. మార్టూరు మండలం కోలలపూడి గ్రామం నుండి వచ్చిన యాత్రికులలో ముగ్గురు యువకులు ప్రమాదంలో చిక్కుకోగా, అధికారులు సముద్రంలోకి ఈదుకుంటూ వెళ్లి వారికి సహాయం చేశారు. అనంతరం ఈపురుపాలెం ఎస్.ఐ వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. సాహసోపేత చర్యను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు. యాత్రికుల రక్షణ కోసం డ్రోన్‌లు, సీసీ కెమెరాలు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ వంటి ఆధునిక పద్ధతులతో బందోబస్తు చేపట్టామని ఎస్పీ తెలిపారు. హెచ్చరికలు పాటించని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# అమ్మవారి ఏజెన్సీస్ కి దక్కిన అరుదైన గౌరవం...

**జూలై 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరులో స్థానికంగా ఉన్న అమ్మవారు ఏజెన్సీకి అరుదైన గౌరవం దక్కింది. 2023 -24 ఆర్థిక సంవత్సరంకు గాను ఏషియన్ పెయింట్స్ కు సంబంధించి 10 కోట్లకు పైగా అమ్మకాలు చేసిన నేపద్యంలో అధినేత జిఎం సురేష్ రాయల్ కు బెస్ట్ అచీవ్మెంట్ అచీవ్మెంట్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శుక్రవారం ప్రముఖ సినీ నటి అనన్య నాగళ్ళ,ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు సంయుక్తంగా సురేష్ రాయల్ కు రెండు ట్రోఫీలను అందజేశారు. ఉత్తమ అచీవ్ మెంట్ అవార్డును ప్రధానం చేశారు. . ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ రీజనల్ మేనేజర్ చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ అమ్మకాలలో తిరుచానూరుకు చెందిన అమ్మవారి ఏజెన్సీస్ కు ఈ అవార్డు





ను ప్రధానం చేయడం సంతోషంగా ఉందన్నారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో సురేష్ రాయల్ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అమ్మవారి ఏజెన్సీ అధినేత సురేష్ రాయల్ మాట్లాడుతూ ఈ అవార్డును తన కుటుంబ సభ్యులు ప్రోత్సాహంతోనే అందుకోగలిగాలని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ రాయల్ సతీమణి సునీత రాయల్ కుమారులు వంశీ రాయల్, మోహిత్ రాయల్, ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేడంగి పాలెం సొసైటీ చైర్మన్ గా మేడిశెట్టి బుజ్జి ప్రమాణ స్వీకారం.

**సొసైటీ అభివృద్ధి కి,రైతుల ప్రగతికి కృషి చేస్తా.**
**రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి రామనాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన బుజ్జి.**

**పోడూరు. జూలై 25,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలోని వేడంగి పాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా మేడిశెట్టి బుజ్జి, సభ్యులుగా లంకలపల్లి రవీంద్ర ప్రసాద్, గుడాల శివ ప్రసాద్ శుక్రవారం వేడంగి పాలెం సొసైటీ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షులు కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధిలో నడుస్తున్న సొసైటీ ని నూతన చైర్మన్ మరింత అభివృద్ధిలోకి తీసుకువచ్చి గుర్తింపు పొందాలన్నారు. మంత్రినిమ్మల రామానాయుడు మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. గతంలో రైతు నాయకుడిగా పోరాటాలు చేసి, సొసైటీ చైర్మన్ గా సేవలంధించిన మంత్రి నిమ్మల రామానాయుడుకు రైతుల కష్టాలు,రైతుల సమస్యలు తెలుసని రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే సొసైటీలకు మంత్రి నిమ్మల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. జనసేన పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ బోణం నరసయ్య మాట్లాడుతూ రైతులు బాగుంటేనే సొసైటీలు అభివృద్ధి చెందుతాయని, సొసైటీ లు అభివృద్ధి చెందితేనే రైతులకు ఉపయోగపడతాయన్నారు. అందుచేత సొసైటీలకు రైతులకు అవినాభావన సంబంధం ఉండాలని అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ రాజకీయాలలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ ఎంపీపీ దాసరి రత్న రాజు మాట్లాడుతూ పదవులు అలంకారప్రాయం కాదని ఆ పదవులలో ఉన్నవారు పదవి బాధ్యతలు చిత్తశుద్ధితో నెరవేరుస్తూ ఆ పదవులకు వన్నె తేవాలని అన్నారు. టిడిపి నాయకులు పాలవలస తులసి రావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సింగిల్ విండో సిస్టం పెట్టి సహకారసంఘాలను బలోపేతం చేశారన్నారు. చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మేడిశెట్టి బుజ్జి మాట్లాడుతూ మంత్రి రామానాయుడు తనను ఈ పదవిలో నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాన న్నారు. సొసైటీ అభివృద్ధికి రైతుల ప్రగతికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం సభలో పాల్గొన్న కూటమి నాయకులు త్రి సభ్య కమిటీని శాలువాలు, పూల మాలలతో అభినందించారు. సర్పంచ్ సి హెచ్ శారద ఉప సర్పంచ్ వీరగొమ్ముల గ్రామ టిడిపి అధ్యక్షులు దూబా వెంకటేశ్వరరావు ఎంపీటీసీలు వై నరసింహారావు డి. దొరబాబు నియోజకవర్గం టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు జి వెంకటేశ్వరరావు పి రామభద్రరాజు మామిడిశెట్టి పెద్దిరాజు బోనం నాని కుక్కల సత్యనారాయణ దేవళ్ళ ప్రసాద్, రామకోటి మేడపాటి గంగాధర రెడ్డి కలిదిండి సత్యనారాయణ రాజు కొండేటి ప్రసాద్ కుక్కల మునీంద్రరావు బ కె మధు, జనసేన నాయకులు తులా రామలింగేశ్వర రావు కొ్రకూటి హరి,ఇనుకొండ రంగారావు బండారు రాజేష్, శిడగం సూరి సాధనాల దుర్గా బాబు మానేపల్లి శ్రీధర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు మండల బిజెపి అధ్యక్షులు చింతపల్లి నాగరాజు స్థానిక టీడీపీ బిజెపి జనసేన నాయకులు సొసపోడూరు మండలంలోని వేడంగి పాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా మేడిశెట్టి బుజ్జి సభ్యులుగా లంకలపల్లి రవీంద్ర ప్రసాద్ గుడాల శివ ప్రసాద్ శుక్రవారం వేడంగి కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షులు కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ 700 మందికి పైగా సభ్యులు కలిగి నాలుగు కోట్ల టర్నోవర్ తో నడుస్తూ అభివృద్ధిలో నడుస్తున్న సొసైటీ నూతన చైర్మన్ మరింత అభివృద్ధిలోకి తీసుకువచ్చి గుర్తింపు పొందాలన్నారు. మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. గతంలో రైతు నాయకుడిగా పోరాటాలు చేసి, సొసైటీ చైర్మన్ గా సేవలందించిన మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడుకు రైతుల కష్టాలు రైతుల సమస్యలు తెలుసని రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే సొసైటీలకు మంత్రి నిమ్మల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. జనసేన పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం సొసైటీలు అభివృద్ధి చెందుతాయని, సొసైటీ లు అభివృద్ధి చెందితేనే రైతులకు ఉపయోగపడతాయని అందుచేత సొసైటీలకు రైతులకు అవినాభావన సంబంధం ఉండాలని అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ రాజకీయాలలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మేడిశెట్టి బుజ్జి గత 30ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి సేవలందించారన్నారు. మంత్రి రామానాయుడు ఆయన సేవలను గుర్తించి చైర్మన్ పదవిలో నియమించారన్నారు. మాజీ ఎంపీపీ దాసరి రత్న రాజు మాట్లాడుతూ పదవులు అలంకారప్రాయం కాదని ఆ పదవులలో ఉన్నవారు పదవి



బాధ్యతలు చిత్తశుద్ధితో నెరవేరుస్తూ ఆ పదవులకు వన్నె తేవాలని అన్నారు. టిడిపి నాయకులు పాలవలస తులసి రావు మాట్లాడుతూ 1895లో దూబే మహనీయుడు సహకార వ్యవస్థను రూపొందించి సహకార సంఘాలు ఏర్పాటు చేశారని నాటి నుండి అభివృద్ధి చెందిన సహకార సంఘాలలో నేడు 100 కోట్ల మందికి పైగా సభ్యులు ఉన్నారని అన్నారు. 1983లో నాటి ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మన రాష్ట్రంలో సింగిల్ విండోస్ సిస్టం ఏర్పాటు చేసి రైతులందరికీ ఒకే చోట సేవలందించాలని సొసైటీల వద్దనే రైతులకు రుణాలతో పాటుఎరువులు,విత్తనాలు, పురుగుమందులు అందించేలా సహకార వ్యవస్థను రైతులకు మరింత అందుబాటులో తెచ్చి సహకార సంఘాలను బలోపేతం చేశారన్నారు. చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మేడిశెట్టి బుజ్జి మాట్లాడుతూ మంత్రివర్యులు రామానాయుడు తనను ఈ పదవిలో నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాన న్నారు. సొసైటీ అభివృద్ధికి రైతుల ప్రగతికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం సభలో పాల్గొన్న కూటమి నాయకులు త్రి సభ్య కమిటీని శాలువాలు, పూల మాలలతో అభినందించారు. సర్పంచ్ సి హెచ్ శారద ఉప సర్పంచ్ వీరగొమ్ముల గ్రామ టిడిపి అధ్యక్షులు దూబా వెంకటేశ్వరరావు ఎంపీటీసీలు వై నరసింహారావు డి. దొరబాబు నియోజకవర్గం టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు జి వెంకటేశ్వరరావు పి రామభద్రరాజు మామిడిశెట్టి పెద్దిరాజు బోనం నాని క దేవళ్ళ ప్రసాద్, రామకోటి మేడపాటి గంగాధర రెడ్డి కలిదిండి సత్యనారాయణ రాజు కుక్కల మునీంద్రరావు కె మధు, జనసేన నాయకులు తులా రామలింగేశ్వర రావు ఇనుకొండ రంగారావు బండారు రాజేష్, శిడగం సూరి సాధనాల దుర్గా బాబు మానేపల్లి శ్రీధర్ బిజెపినాయకులు యర్రంశెట్టి పద్మారావు చింతపల్లి నాగరాజు స్థానిక టీడీపీ బిజెపి జనసేన నాయకులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగడపల్లి గ్రామంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా పి 4 కార్యక్రమంలో పాల్గొన్న.

**ఐటీడీఏ పీవో కె. రాములు నాయక్**

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 25** పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కలుం. బాపిరాజు, ఆధ్వర్యంలో పి 4 జీరో పావర్టీ గుర్తింపు కార్యక్రమం సందర్భంగా గ్రామ సభ నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీడీఏ పీవో కె. రాములు నాయక్, ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాసబాబు, పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ... గ్రామంలో ఇప్పటికే సచివాలయ సిబ్బంది పీ-4 సర్వే పూర్తిచేసి బంగారు కుటుంబాలను గుర్తించారని తెలిపారు. 2047 నాటికి ఒక్క కుటుంబం కూడా పేదరికంతో బాధపడకుండా చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, ఉద్యోగులు, విదేశాలలో ఉండే వారిని





సమన్వయపరిచి మార్గదర్శకులుగా ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమాజంలోని పేదవారిని గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న సాయంతో పాటు మార్గదర్శకుల నుంచి ఏదో ఒక సాయం అందించడం కార్యక్రమ ఉద్దేశ్యమని తెలిపారు. పేదరికం అనేది లేకుండా చేయడమే లక్ష్యంగా మార్గదర్శకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ కరుణ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# శక్తి యాప్, ఫోక్స్ చట్టం, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...







**పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు**

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 25** పోలవరం మండలం ఎస్టి ఫ్రాన్సిస్ స్కూల్లో శక్తి యాప్ పై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు, సిఐ బాల సురేష్ లు శుక్రవారం ఉదయం ఏర్పాటు చేశారు. డి.ఎస్.పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఈ యాప్ ద్వారా ఆపదలో ఉన్న విద్యార్థులు మహిళలు యువతులు పోలీసుల సహాయం పొంది ఆపదనుండి బయటపడవచ్చునని ఆయన వారికి సూచించారు. చుట్టుపక్కల వారికి కూడా తెలియజేసి వారిని కూడా అవగాహన కల్పించాలని ఆయన వారికి తెలిపారు. యాప్ ను వినియోగించి ఎప్పుడు సహాయం కావాలన్నా సమయంతో సంబంధం లేకుండా సహాయం అందుతుందని డి.ఎస్.పి ఆయన అన్నారు. అలాగే డ్రగ్స్ మత్తులో నేడు యువత అనేక నేరాలు చేస్తున్నారని, మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి తెలియజేశారు. పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. రహదారి నియమ నిబంధనల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సమాజంలో నేరాలను అదుపు చేయడానికి పోలీస్ శాఖ శ్రమిస్తోందని, ఇందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం సిఐ బాల సురేష్ , ఎస్సై ఎస్ ఎస్ ఎస్ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్కూలు అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ

**- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**
**- ఎంపిడిఓ మన్మథ రావు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస బీసీ వసతి గృహాన్ని ఎంపిడిఓ మన్మథ రావు శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను వంట గది పరిసరాలను , త్రాగునీరు వంటి వాటిని పరిశీలించారు. భోజనం రుచి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. వంటగది పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## ఎస్ ఎస్ ట్యాంక్ నందు జల హారతి చెరువు కట్టకు నీటిని ప్రారంభించిన:

**గుమ్మనూరు నారాయణ స్వామి**



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నందు హెచ్ఎన్ ఎస్ ఎస్ కాలువ నీటికి గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి గంగా హారతి చేసి, మునిసిపల్ ఛైర్పర్సన్ భవాని గంగమ్మ కు పసుపు చీర సమర్పించి అనంతరం నీటిని చెరువు కట్టలకు పంపింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, టిడిపి కౌన్సిల్ సభ్యులు, బండారు ఆనంద్, టిడిపి నాయకులు మరియు మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్,డి ఈ షబానా,ఏ ఈ ప్రతాప్,ఏ ఈ సుదర్శన్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత అనిల్ గౌడ్



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** ఏపీ కార్మికశాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష ని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు యువనేత అనిల్ గౌడ్ పలువురు తెదేపా నేతలతో కలిసి గుంతకల్లు రైల్వే స్టేషన్ నందు మంత్రి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, వీడ్కోలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాదర్, అవినాష్,సంతోష్,హాజీ, భూషి,మంజూరు,ఖాజా, ఇస్మాయిల్ ఖాన్ మరియు తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

## చైపీ 4లో భాగంగా 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు



**బాపట్ల జూలై 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పీ 4 కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి మాట్లాడారు. స్వర్ణ ఆంధ్ర పీ-4 కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లకు ఆయన దిశానిర్దేశం చేశారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు. 2029 నాటికి జీరో పావర్టీ లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. పీ-3 మాదిరిగానే పీ-లో సంపద సృష్టి జరగడం కాకుండా, చివరలో ఉన్నవారికి కూడా ఆ ప్రయోజనాలు చేరేలా చేస్తున్నామని పేర్కొన్నారు. ఆగస్టు 15లోపు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఇందుకు లక్షా యాభై వేల మార్గదర్శకులు అవసరమని తెలిపారు. ఇప్పటివరకు 5.74 లక్షల బంగారు కుటుంబాలు, 57,503 మార్గదర్శకులను గుర్తించామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, పీడీ డిఆర్డిఏ శ్రీనివాసరావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, సిపిఓ షాలేం రాజు, బాపట్ల ఆర్డీఓ గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

: వైద్యుడు జీవన్ పాలకొల్లు మండలం
లంకలకోడేరు లో అవగాహన సదస్సు
జాతీయ డెంగ్యూ మాస ఉత్సవాల్లో భాగంగా
డెంగ్యూ వ్యాధి పై ప్రదర్శన
ఇంటి పరిసరాల్లో నీటి నిలువ లేకుండా
జాగ్రత్తలు పాటించాలి
ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం రేడే పాటించడం
ద్వారా వ్యాధులు దూరం

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, జూలై -25 :** పరిసరాలను పరిశుభ్రంగా పొడిగా ఉంచుకోవాలని తద్వారా ప్రమాదకర జ్వరాల నుండి బయటపడవచ్చు అని పాలకొల్లు మండలం లంకలకోడేరు పి.హెచ్.సి వైద్యుడు డాక్టర్ ఎం.నవ్య జీవన్ అన్నారు.లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో లంకలకోడేరులో జాతీయ డెంగ్యూ మాషోత్సవంల్లో భాగంగా డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్య జీవన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని దాని ద్వారా డెంగ్యూ వ్యాధి నుంచి రక్షింపబడతారని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు మాట్లాడుతూ దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గన్యా, బోద వ్యాధి, మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు ప్రబలుతాయని, ఈ వ్యాధులు బారిన పడకుండా ఉండుటకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తద్వారా దోమలు నివారించవచ్చని తెలిపారు, ఎవరికైనా జ్వర లక్షణాలు ఉంటే వెంటనే ఆశా కార్యకర్తను. ఏ.ఎన్. ఎం, ఎం ఎల్ హెచ్ పి లను, సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకుని




మందులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పి హెచ్ ఎన్ పి.ఎలిజిబెత్, సూపర్వైజర్ ఎస్కే అమలేశ్వరరావు, ఎం దివాకర్ బాబు, టి హరిబాబు, ఎల్ టి ప్రసాద్, మార్తమ్మ, సుశీల, రోజా కమల, సుజ్ఞానమని, ఆశా కార్యకర్తలు, ట్రైనీ జిఎన్ఎంలు పాల్గొన్నారు.

## అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు
## శివరామకృష్ణ పనితీరుపై తప్పుడు ఆలోచనలతో బురద జల్లడం సరికాదు.

దీన్ని నాయకులుగా.కార్యకర్తలుగా తీవ్రంగా
ఖండిస్తున్నాం పాంగిరవీంద్ర.

**అనంతగిరి మండలం జులై 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో ఇటీవల కాలంలో24.గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రామ పంచాయతీకమిటీల ఎన్నికల నిర్వహణ పూర్తికాగా 24.వ తేదీ గురువారం నాడు మండల కేంద్రమైన అనంతగిరి పర్యాటక శాఖ అతిథి గృహం ప్రాంగణంలో అనంతగిరి మండల కమిటీ ఎన్నిక జరుగుతుందని గురువారము ఉదయం 10.గంటలకు గ్రామ పంచాయ తీలకమిటీ సభ్యులు హాజరై మండల కమిటీ సభ్యులను ఎన్నుకోవాలనిపార్టీ అబ్జర్వర్లు వెంకటరమణ .శివరామకృష్ణ ఒక ప్రకటన విడుదల చేస్తూ కమిటీ సభ్యులకు నాయకులకు సమాచారం అందించారు. అయితే సమయం మించిపోతున్న కొందరు పోటి నాయకులు సమయానికి హాజరు కాకపోవడంతో నియోజకవం ్గపరిశీలికులు శివరామకృష్ణ ఎన్నికల ప్రక్రియను తాత్కిలుకంగా వాయిదా వేశారు. అయితే పరిశీలకులుకావాలనే ఎన్నిక వాయిదా వేశారని సమాచారం అందించలేదని .దోన్నుదొరవర్గానికి కొమ్ముకాస్తున్నారని అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ పార్టీలో కొందరు నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ పరిశీలకులు శివరామకృష్ణ పై బురద జల్లడం సమంజసం కాదని తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త నాయకుడు పాంగి రవీంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకుడు మాట్లాడుతూ పార్టీ విధి విధానాలను అనుసరించి పరిశీలకులు నడుచుకున్నారని అటువంటి వ్యక్తిపై పనికిమాలిన ఆరోపణలు తగవని బలబల లునిరూపించుకోవాలనుకునే ఉద్దేశం ఉంటే పార్టీ కేటాయించిన సమయానికి హాజరై పోటీకి నిలవాలని సమయానికి హాజరు కాకుండా సమాచారం అందించలేదనిదొర వర్గానికి సమాచారం అందించి పరిశీలకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నార నే ఆరోపణలో వాస్తవం ఎంత మాత్రం లేదని జరుగుతున్న పరిణామాలు వాస్తవాలు పార్టీ కార్యకర్తలు. పార్టీ అభిమానులు



గమనిస్తున్నారని సూచించారు. తప్పుడు ఆరోపణలు చేసేవారు ఏనాడు పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనలేదని ప్రజల వద్దకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు గూర్చి వివరించిన దాఖలు లేవని. వర్గాలు విభజించి మండలంలో పాలన సాగిద్దాం అనే ఆలోచనతో కొందరు నాయకులు ఉన్నారని గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికీ నిర్ణయాలకు కట్టుబడి ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు పని చేయాలి తప్ప నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేసే వారిని పార్టీ క్షమించదని రవీంద్ర అన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ అభివృద్ధికి బాపట్లలో చురుకైన చర్యలు:

మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**బాపట్ల జూలై 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఏపీఎస్ ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బాపట్ల బస్ డిపోను ఆయన సందర్శించి, మోడల్ బస్టాండ్‌గా అభివృద్ధి, టాయిలెట్ కాంప్లెక్స్, సిమెంట్ రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. త్వరలో బాపట్ల డిపోకు కొత్త బస్సులు, తిరుపతి, శ్రీశైలం, బెంగళూరు మార్గాలకు ప్రత్యేక సర్వీసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్మికుల నైట్ ఎలవెన్స్.20 నుంచి 130 రూపాయలకు పెంచినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నుండి సూర్యలంక తీరం వరకు శని, ఆదివారాల్లో ప్రత్యేక బస్సులు నడపాలని, బాపట్ల బస్టాండ్ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. బాపట్ల డిపోలో శౌచాలయాలు, సదుపాయాల పెంపు అవసరమని, అలాగే జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు మాట్లాడుతూ బాపట్ల సముద్రతీర ప్రాంతంగా ఉండటంతో ఉమ్మడి రాష్ట్రాల నుండి పర్యాటకులు వస్తున్నారని, అందుకు గాను రెండు రాష్ట్రాల నుండి బస్సులు నడిపితే టూరిజం మరింత అభివృద్ధి చెందుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లారెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, తాసిల్దార్ సలీమా మున్సిపాలిటీ కమిషనర్ రఘునాథరెడ్డి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్



డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్, బాపట్ల డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించిన ఏడుగురు సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## పి జి ఆర్ ఎస్ వేదిక ద్వారా వేపూరి కోట గ్రామానికి
## సంబంధించిన అర్జీ పై గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించిన





జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 25** పి జి ఆర్ ఎస్ వేదిక ద్వారా వేపూరి కోట గ్రామానికి సంబంధించిన అర్జీ పై ఆ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆ సమస్యను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిష్కరించారు. ములకలచెరువు మండలం వేపూరి కోట గ్రామానికి చెందిన రత్నమ్మ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన అర్జీని పరిష్కరించేందుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఉదయం ఆ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రత్నమ్మ అందజేసిన అర్జీ పై మండల తాసిల్దార్ ను మరియు ప్రజలను వివరాలు అడిగి అర్జీలో పేర్కొన్న రహదారి, జిల్లా ఆర్ అండ్ బి (రహదారులు మరియు భవనాల) శాఖకు చెందినదిగా తేల్చి సమస్యనుపరిష్కరించారు. అనంతరం ఆర్ అండ్ బి బోర్డులను ఏర్పాటు చేయవలసిందిగా తాసిల్దారును ఆదేశించారు. ఈ తనిఖీలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ములకలచెరువు తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు భద్రత శక్తి యాప్

జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.

**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.మహిళలకు భద్రత శక్తి యాప్ అని అత్యవసర సమయాల్లో మహిళల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన శక్తి యాప్ వాట్సాప్ 7993485111 నెంబర్ ను మహిళలు విద్యార్థినీలు అందరూ సేవ్ చేసుకోవాలని, శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు తెలిపారు.ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఈరోజు మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ జి.శంకర మల్లయ్య పర్యవేక్షణలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ డౌన్లోడ్ రిజిస్ట్రేషన్, మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ పై పాఠశాలలు, కళాశాలలు, రద్దీ ప్రాంతాలలో పోలీస్ సిబ్బందితో పాటు శక్తి టీం బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించారు.శక్తి టీం బృందాలు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్, పట్టణ కేంద్రంలోని వివిధ ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థిని విద్యార్థులతో పాటు మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. శక్తి యాప్ మహిళల సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా రక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ స్టేషన్ కు వెళ్లవలసిన అవసరం లేకుండా శక్తి ద్వారా డయల్ 112 మరియు" " బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు, మహిళలతో పాటు ప్రజలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు శాఖ ప్రజలకు మరింత సేవలు అందించడంలో భాగంగా శక్తి వాట్సాప్ 7993485111 నంబర్ సేవ్ చేసుకొని పోలీసు వారి సేవలు పొందవచ్చునని అవగాహన కల్పించారు.పై వాట్సాప్ నంబర్ కు కాల్స్ లేదా మెసేజ్ చేసిన కొద్ది నిమిషాల్లోనే శక్తి టీం బృందాలు స్పందించి ఆపదలో ఉన్న వారి చెంతకు వెళ్లి రక్షణ కల్పిస్తారని ఈ సేవలు 24 గంటల



పాటు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుచున్న , ఎవరైనా పోలీస్ వారి నిబంధనలను ఉల్లంఘించిన, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ నేరాలు, మోసాలు, మహిళలు/చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి తెలిసిన వెంటనే డయల్ 100, 112,181,1098,1930 మొదలగు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు

## ప్రజా జ్యోతి. వార్తకు స్పందించిన విద్యుతాధికారులు -



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** అనంతపురం జిల్లా పామిడి పట్టణం నందు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజా జ్యోతి వార్త ద్వారా మూడు రోజుల క్రితం ప్రచురించినటువంటి వార్తపై విద్యుతాధికారులు స్పందించి మరమ్మత్తు పనులు జరిపి ప్రమాదం సంభవించకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి తగు చర్యలు తీసుకోవడం జరిగినది కానీ పామిడి పట్టణం నందు ఈ ఒక్క ప్రాంతంలో ఈ ఒక్క ట్రాన్స్ఫార్మర్ దగ్గరే కాకుండా పామిడి పట్టణంలో పలుచోట్ల ఇదేవిధంగా ప్రమాదాలకు దారి తీసే విధంగా ఉన్నాయంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు పామిడి పట్టణంలో ఈ విధమైన ఎన్నో సమస్యలు కల్ల ఎదుట కనిపిస్తున్న విద్యుతాధికారుల కంట పడలేదా నిత్యం కరెంట్ లైన్ మ్యాన్ లు విద్యుత్ సమస్యలపై ప్రతి వీధి తిరుగుతూనే ఉంటారు అదేవిధంగా ప్రతి నెల క్రమం తప్పకుండా కరెంట్ బిల్లుల కోసం ఇంటింటికి వెళుతూనే ఉంటారు అలాంటిది ఈ విధంగా ప్రమాదకరంగా మారినటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వీరి ఎవరికంటా పడలేదా లేదా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారా ఒకవేళ చూసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేదా లేక తీసుకెళ్లిన ఉన్నతాధికారులు స్పందించలేదా అన్న మరెన్నో ప్రశ్నలకు తావిస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ లో అంబేత్కర్ రాజ్యంగా నడవటం
## లేదు రెడ్ బుక్ రాజ్యాగం నాడుస్తుంధి

పోలవరం మాజీ శాసనసభ్యులు
తెల్లం బాలరాజు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 25** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యిన దగ్గరనుండి నేటి వరకు ఎవరైతే వైయస్సార్సీపీ పార్టీలో క్రియ శిలకంగా ఉంటున్నారో వారిని టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెల్లం బాలరాజు అన్నారు. అసలు నానిని ఎ ప్రతి పదికన అరెస్ట్ చేశారో తెలియచెయ్యాలి అని అన్నారు, ఆంధ్రప్రదేశ్ లో అంబేత్కర్ రాజ్యంగా నడవటం లేదు అని, రెడ్ బుక్ రాజ్యాగం నాడుస్తుంధి అని బాలరాజు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సౌమ్యాని కుని చేస్తుందని మండి పడ్డారు, రోజులు ఎప్పుడు ఒకేలాగా ఉండవు అని, ఈరోజు మనం ఏమిచేస్తున్నామో అదే రేపు తిరిగివస్తుందని, అన్నింటికీ కాలమే సమాధానం చెప్తుందని బాలరాజు అన్నారు. ఇలానే అక్రమ అరస్టుల పర్వం కొనసాగితే మాపార్టీ నాయకులూ, కార్యకర్తలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు.

## వితంతువులు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలి



**రామాపురం ప్రజా జ్యోతి జూలై 25** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో ఈరోజు జరిగినటువంటి మండల డీలర్ల సమావేశంలో మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 26 తేదీ నుండి 65 సంవత్సరంల పైబడిన వారికి వారి ఇంటి వద్దకే రేషన్ సప్లైచేయాలని డీలర్లును కోరారు మరియు పర్మిట్ డీలర్లు ఆతరేషన్ కు అప్లై చేసుకోవాలని సూచనలు ఇచ్చారు.డీలర్లు 1 వ తేది నుండి 7 వతేది వరకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు రేషన్ ఇవ్వవలెనని ఆదేశించారు మరియు ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు ఈ పాస్ మిషన్ ఆన్ లోనే ఉండాలని సూచించారు.డీలర్లు ఎక్కడ కన్నా వెళ్లాలంటే ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు పోవాలంటే తహసిల్దార్ గారి పర్మిషన్ తీసుకోవాలని చెప్పారు డీలర్లు రేషన్ గౌడ దగ్గరకు వెళ్లి తూకాలు సరిచూసుకొని సరుకుతెచ్చిన వెంటనే ఫింగర్ వేసి స్టాకులు డౌన్లోడ్ చేసుకోవలెను సూచించారు.ఈ సమావేశంలో మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు గారుఎన్ఫోర్స్మెంట్ తహసిల్దార్ గారువెంకటరెడ్డి డిప్యూటీ తహసిల్దార్ కృపావతి గారు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్. మరియు మండల డీలర్లు పాల్గొన్నారు

## నిన్న పర్యటన నేడు పరిష్కారం

సమస్య మీది పరిష్కారం మాది
ఒక్కరోజులో సమస్యలకు పరిష్కారం
చమర్తి జగన్మోహన్ రాజుకు ధన్యవాదాలు తెలియజేసిన 8,26 వార్డు ప్రజలు



**రాజంపేట ప్రజా జ్యోతి జూలై 25** సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాజంపేట పట్టణ మునిసిపాలిటీ పరిధిలోని 26 వ వార్డు నందు ఎన్నో సంవత్సరాలుగా త్రాగునీటి సమస్య ఉండటంతో చమర్తి దృష్టికి తెగ వెంటనే వారికి ఒక్క రోజులోనే త్రాగునీరు బోర్ వేయించడం జరిగింది. అంతేకాకుండా ఎనిమిదో వార్డులో గురువారం పర్యటించిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకు రావడంతో సమస్యలను ఒక్కరోజు తిరగకముందే పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, కానీ గురువారం తొలి అడుగు కార్యక్రమంలో మా ప్రాంతానికి వచ్చిన జగన్మోహన్ రాజు గారికి సమస్యలు తెలియజేయడం జరిగిందని, శుక్రవారం నాడు తమ ప్రాంతంలో కరెంటు పోల్ సమస్యను పరిష్కరించడంతోపాటు, కాలువలను శుభ్రం చేసి శానిటైజేషన్ చేసి తమ సమస్యలను పరిష్కరించారని అందుకు తాము ధన్యవాదాలు తెలియజేస్తు కూటమి ప్రభుత్వానికి మరియు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి వార్డు ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది





**డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు**

**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని ఎంతో పవిత్రమైనదని రాయచోటి డైట్ ప్రిన్సిపల్ శ్రీ అజయ్ కుమార్ బాబు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల డి ఈ ఎల్ ఈ డి కోర్సు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఆయన మాట్లాడారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా మరియు రాయలసీమ నాలుగు జిల్లాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయ శిక్షణ పొందగోరే చాత్రోపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈరోజు బోధనా వృత్తి గొప్పతనాన్ని గురించి మాట్లాడడానికి నాకు అవకాశం కలిగించినందుకు చాలా ఆనందంగా ఉందని భారత దేశంలో గురువు స్థానం చాలా గొప్పది అన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుని చేతిలో సమాజ నిర్మాణం ఉందని మనం తయారు చేసే విద్యార్థులు రేపటి నాయకులు శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనికులు మరియు సేవా మానవతావాదులు కావచ్చని డైట్ లాంటి ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో పనిచేయడం ఎంతో గౌరవప్రదమైన విషయం అన్నారు. రేపటి ప్రాథమిక విద్య ఉద్యమానికి ఆధార స్తంభాలు మీరేనని మీలో మంచి విలువలు సానుకూల దృక్పథం విద్య పట్ల శ్రద్ధ బలపరిచే బాధ్యత మనలో ఉంటే మన సమాజాన్ని మార్చుకోవచ్చు అన్నారు. తర్వాత మాట్లాడిన డైట్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ వై. గిరిబాబు యాదవ్ మాట్లాడుతూ బోధన అనేది కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాదు అది విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే పరిశుద్ధమైన సేవ లాంటిదని ఉపాధ్యాయుడిగా మనం విద్యార్థులలో ఆసక్తిని రేకెత్తించాలని పేర్కొన్నారు. విద్యార్థులలో చైతన్యాన్ని నింపి మంచి పౌరులుగా వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బోధనా వృత్తి సంపాదన కోసం కాదని సంస్కారాన్ని సృష్టించేందుకు మానవతా విలువలను పిల్లలపై ముద్రించేందుకు ఈ వృత్తిని మనం గర్వంగా స్వీకరించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి లోకి ప్రవేశిస్తున్న మీ జీవితంలో ఇదొక మలుపు దశ అని ఉపాధ్యాయుని స్థానం మహత్తరమైనదని మన భారతీయ సంస్కృతిలో ఉపాధ్యాయుడికి ఎనలేని కీర్తి ఉందన్నారు. ఉపాధ్యాయుడు మాత్రమే ఈ సమాజాన్ని మార్చగలడని పిల్లలకు మార్గదర్శకులుగా నిలబడి సమాజానికి మార్గ నిర్దేశకుడు అవుతాడు అన్నారు. తదుపరి లెక్చరర్ శివ భాస్కర్ మాట్లాడుతూ డైట్ లో శిక్షణ పొందే అవకాశాన్ని గౌరవంగా భావించాలని ఇక్కడ మీరు పొందే విద్య, విలువలు, శిక్షణ ఇవన్నీ మీ భవిష్యత్తును తీర్చిదిద్దే ఆయుధాలు అన్నారు. మరో లెక్చరర్ రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల శిక్షణలో మీరు అభ్యసించేది కేవలం పుస్తక విజ్ఞానమే కాదని మానవీయ విలువలు కూడా నేర్చుకుంటారని శిక్షణ నైపుణ్యాలు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని మీరు నేర్చుకుంటారన్నారు. అనంతరం లెక్చరర్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అర్థం చేసుకునే మానసిక దృక్పథం కలవారని తరగతిలో మార్గదర్శకత్వం, నైపుణ్యం, విద్యాసమానత్వాన్ని సహజమైన బోధన పద్ధతులు సమాజం కోసం సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. మరో గణిత లెక్చరర్ కేదార్నాథ్ మాట్లాడుతూ మీ జీవితంలో అత్యంత శక్తివంతమైన కాలం ఉపాధ్యాయ శిక్షణ కోర్స్ అని దీన్ని విద్య విలువలు అనుభవాలతో నింపాలని కోరారు. ఇంగ్లీషు లెక్చరర్ టి శ్రీనివాసులు మాట్లాడుతూ రేపటి మీ విద్యార్థుల కొరకు నేర్చుకునే శ్రేష్టమైన శిక్షణ ప్రయాణం శ్రేష్టమైన ఉపాధ్యాయులుగా తయారవ్వడానికి దోహదపడుతుందన్నారు. మిమ్మల్ని చూసి విద్యార్థులు మన గురువు గొప్పవారు అని గర్వంగా చెప్పాలని అలాంటి ఉపాధ్యాయులు గా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్లు ఉషారాణి 100 మందికి పైగా నూతనంగా ప్రవేశించిన ఛాత్రోపాధ్యాయులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర వ్యవసాయ విస్తరణకు కృషి






**వీరబల్లి ప్రజా జ్యోతి జూలై 25** సమగ్ర వ్యవసాయ విస్తరణకు కృషి చేస్తున్నట్లు జిల్లా జీవనోపాదుల ప్రాజెక్ట్ మేనేజర్ కోళ్ల. గంగార్జున తెలిపారు. శుక్రవారం నాడు మండల మహిళా సమాఖ్యలో జరిగిన మండల ఉత్పత్తి దారుల సమాఖ్య మహాజన సభలో ఆయన మాట్లాడుచు జిల్లాలో సమీకృత వ్యవసాయంలో తొలి దశలో వీరబల్లి, సోమవరం గ్రామంలో 300 వందల కుటుంబాలను తీసుకొని బేస్ లైన్ సర్వే లో ప్రస్తుత, భవిష్యత్ జీవనోపాదులు సేకరించామన్నారు. మునగ వ్యవసాయ పరిశ్రమ వీరబల్లి మండలనికి మంజూరైనట్లు చెప్పారు. మునగ ఆకుతో 100 రకాల ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని ఈమండలంలో మునగ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు.ఎన్.జి.ఓ.అధికారి అల్లాఅలీ మాట్లాడుచు అంటూ వ్యాధులైన టి.బి.మరియు హెచ్.ఐ.వి. వైరస్ లపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు.ప్రకృతి వ్యవసాయ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు ప్రపంచం చూస్తోందని ఆవిధంగా రైతులు పురుగు మందులు లేని వ్యవసాయం చేయాలన్నారు. ఏపీయం ఖాదర్ వలి మాట్లాడుచు మండల రైతు సమాఖ్య 2024-25 ఆర్థిక సంవత్సరంలో 70 లక్షల లావా దేవీలకు గాను 5.5 లక్షల ఆధాయం వచ్చిందన్నారు. అనంతరం రైతు సమాఖ్య మండల అంధ్యక్షులుగా రాచన్న,కార్యదర్శిగా రామయ్య, కోశాధికారిగా రామ్ ప్రసాద్ లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు గంగాధర్, సుధాకర్, నాగేంద్ర, సిబ్బంది మరియమ్మ, రాజు, సభ్యులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండలో కోన రఘుపతి



**బాపట్ల జూలై 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలో కర్లపాలెం మండలం ప్యార్లి గొల్లపాలెం బాపట్ల పట్టణంలో 13, 34వ వార్డుల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ పేరిట ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలు ప్రజలను మోసం చేసినవేనని, ఇప్పుడు ప్రజలు ఆ విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రజల్లో పెరుగుతోందని, ఈ సమయంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి కూటమి పాలన వల్ల జరిగిన మోసాలను ఇంటింటికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు.వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, విద్యాదీవెన, ఆసరా, అమ్మఒడి లాంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు గుర్తు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు . ప్రజల అభీష్టమే నిజమైన శక్తి అని, రాబోయే రోజుల్లో ప్రజలు మళ్లీ వైఎస్ఆర్సిపికే అవకాశం ఇస్తారని రఘుపతి ధీమా వ్యక్తం చేశారు.వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ.ప్రజలను మోసం చేసే కూటమి ప్రభుత్వం అసలైన రంగు బయట పడుతోందన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు కేవలం ఓట్ల కోసం చెప్పిన తప్పుడు మాటలేనని విమర్శించారు. సీఎం జగన్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు లక్షల మందికి మేలు చేశాయని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో కోన రఘుపతి దిశా నిర్దేశం తో మళ్లీ వైఎస్సార్సీపీ అధికారంలోకి తీసుకురావడానికి పనిచేస్తామని నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు విమర్శెట్టి శ్రీనివాస్ జాల్ రెడ్డి కర్లపాలెం మండలం ఎంపీపీ యారం వనజ సీతారామరెడ్డి ఎల్లావుల కొండలు సర్పంచ్ నాని స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్వేలులో నకిలీ పట్టాలు తయారు చేసే10 మంది ముఠా అరెస్టు





**బద్వేల్ జూలై 25 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గారి సూచనల మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ గారి పర్యవేక్షణలో అర్బన్ సీఐ రాజగోపాల్ గారి ఆధ్వర్యంలో ఎస్సైలు ఎం, సత్యనారాయణ కే, జయరామిరెడ్డి మరియు సిబ్బందితో కలిసి బద్వేల్ టౌన్ లోని శివాలయం రోడ్డు నందు దాసరి రత్నమ్మ, పొట్టిపాటి ప్రసాద్, పొట్టి పాటి జైపాల్, రామాంజుల ఓబులేష్ అలియాస్ కుమార్, పిల్లి భాస్కర్, మన్నెం బాబురావు, బత్తిన రవిశంకర్. కాడి చిన్న సుబ్బయ్య, షేక్ బాబ్జాన్, అన్నపురెడ్డి శ్రీనివాసులు ఈ 10మంది ముద్దాయిలను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారి వద్ద నుండి రెవెన్యూ కార్యాలయముల సీల్లు 46 వ్యవసాయ డీ నమూనా పత్రాలు 96 ఇంటి స్థలం డీకేటీ పట్టాలు 280 అనుబంధ పత్రములు 28 పట్టాదారు పాసుబుక్కులు 70 ప్రింటర్ రబ్బర్ స్టాంప్స్ తయారు చేసే మిషన్ వైట్నర్ గం బాటిల్స్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేసే విఆర్ఓ పాత నేరస్థులు కలసి ఈ నకిలీ పట్టాలు పాసు పుస్తకాలు అనుబంధ పత్రములు తయారుచేసి పలువురికి విక్రయిస్తున్నారన్నారు. ఇలా నకిలీ పట్టాలు విక్రయించడం వలన అసలు లబ్ధిదారులకు సమస్యలు వస్తున్నాయి అన్నారు. ఎవరైనా నకిలీ పట్టాలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 13 మంది పై కేసు నమోదు చేయగా పదిమందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగతా వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ రాజగోపాల్ రూరల్ సీఐ నాగభూషణ్ అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ జయరామిరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్ స్నాచర్లను అరెస్ట్ చేసిన కొరిసపాడు పోలీసులు

**58 గ్రాముల బంగారు ఆభరణాలు, బైకు స్వాధీనం**




**బాపట్ల జూలై 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వరుసగా చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న గుంటూరు టౌన్‌కు చెందిన మేకల హరీష్ (36), షేక్ యాసీన్ (26)లను బాపట్ల జిల్లా కొరిశపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 58 గ్రాముల బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.కొరిశపాడు, వేమూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళల మెడల నుండి గొలుసులు లాక్కున్నట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు డీఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందం సీసీ కెమెరాలు, సాంకేతిక సమాచారం ఆధారంగా మంగళగిరి వద్ద నిందితులను పట్టుకున్నారు. ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన అద్దంకి సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐలు సురేష్, మహమ్మద్ రఫీ, వినోద్ బాబు, హెచ్‌సీలు నాగరాజు, వెంకటేష్, కానిస్టేబుల్ మత్తయ్యలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కావలి టూ బెంగుళూరు రూట్ బస్సు డ్రైవర్ మృతికి సంతాపం తెలిపిన మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** కావలి డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ రసూల్ కు ప్రయాణ సమయంలో రాయచోటి దగ్గర గుండెపోటు రావడం వల్ల బస్సును పక్కకు ఆపి ప్రయాణికులను సురక్షితంగా కాపాడిన డ్రైవర్ తన ప్రాణం అక్కడికక్కడే వదిలేశారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" గారి సోదరులు, టీడీపీ యువనేత డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని ఆర్టీసీ డ్రైవర్ రసూల్ మృతదేహానికి నివాళు లు అర్పించారు.

## గ్రామపంచాయతీ పరిధిలో 100% చెత్త సేకరణ జరగాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**వేపూరి కోట లోని వ్యర్ధపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 25** గ్రామపంచాయతీ పరిధిలో 100% చెత్త సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ములకలచెరువు మండలం వేపూరి కోట లోని వ్యర్ధపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యర్థపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రంలోకి తడి చెత్త మరియు పొడి చెత్త లను వేరు చేసి తీసుకురావాలని, గ్రామపంచాయతీలోని అన్ని కుటుంబాల నుండి చెత్త సేకరణ జరగాలని పంచాయతీ సెక్రటరీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని కుటుంబాల నుండి చెత్త సేకరణ జరిగేందుకు అవసరమయ్యే గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేసుకోవాలని, ఏమైనా ఖాళీలు ఉంటే వాటిని వెంటనే భర్తీ చేసుకొని 100% చెత్త సేకరణ జరగాలని ఎంపీడీవోను మరియు పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. ఈ తనిఖీలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ములకలచెరువు తాసిల్దార్, మండల ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే షాజహాన్ భాష**



**మదనపల్లె ప్రజా జ్యోతి జూలై 25** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష తెలిపారు. శుక్రవారం మదనపల్లి మండలం కోటవారిపల్లెలో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికివెళ్లి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ అధ్యాయమన్నారు.

## వీరభద్ర స్వామి దేవస్థానం లో రాహుకాల పూజలు





**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 25** రాయచోటి పట్టణంలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం యందు ప్రతి శుక్రవారం భద్రకాళి అమ్మవారికి మహిళా భక్తులు రాహుకాల పూజలు నిర్వహిస్తారు.అందులో భాగంగా ఈరోజు పూజలు నిర్వహించారు.మహిళా భక్తులకి దేవస్థాన అర్చక స్వామి శంకరయ్య భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి వచ్చిన భక్తులకి అర్చనలు చేయించి తీర్థప్రసాదాలు అందించారని ఆలయ కార్యనిర్వాహణాధికారి డివి రమణారెడ్డి తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com